జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 236 హైదరాబాద్, జూన్ 15 మంగళవారం 2021 8 పేజీలు వెల : 5.00

# కాషాయ కండువా కప్పుకున్న ఈటల



న్యూఢిల్లీ, జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఈటల బీజేపీలోకి చేరారు. 2021, జూన్ 14వ తేదీ సోమవారం ఉదయం ఢిల్లీకి వెళ్లిన ఆయన..తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఇన్ ఛార్జ్ తరుణ్ చుగ్ సమక్షంలో ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఈటల బీజేపీలోకి చేరారు. 2021, జూన్ 14వ తేదీ సోమవారం ఉదయం ఢిల్లీకి వెళ్లిన ఆయన..తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఇన్ ఛార్జ్ తరుణ్ చుగ్ సమక్షంలో ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కండువా కప్పి..పార్టీలోకి స్వాగతం పలికారు. ఈటలతో పాటు.. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్, టీఎంయూ నేత అశ్వత్థామ రెడ్డి సహా.. మరికొందరు నాయకులు.. బీజేపీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ తరుణ్ చుగ్ పార్టీ సభ్యత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, పార్టీ ఎంపీలు ధర్మపురి అరవింద్, సోయం బాపురావు, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎమ్మెల్యే రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇంటికి ఈటెల రాజేందర్ బృందం వెళ్లనుంది.బీజేపీలో చేరిన అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన వెంటనే ఘన స్వాగతం పలికేందుకు ఈటల అనుచరులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు.. ఈటల చేరికకంటే ముందే హైప్ క్రియేట్ చేసిన కమలం పార్టీ నేతలు.. ముందు ముందు ఉద్యమకారులను తమవైపు (మిగతా 2లో...)

## జర్నలిస్ట్ రఘుకు బెయిల్



నల్గొండ,జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: జర్నలిస్ట్ రఘుకు మిర్యాలగూడ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మఠంపల్లి పీఎస్‌లో రఘుపై రెండు కేసులు పోలీసులు నమోదు చేశారు. రెండు కేసుల్లోనూ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మంగళవారం నల్గొండ జైల్ నుండి రఘు విడుదల కానున్నారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని గుర్రంబోడు గిరిజన భూముల కేసుల విషయంలో కొన్ని రోజుల క్రితం తొలివెలుగు జర్నలిస్ట్ రఘును పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. (మిగతా 3లో...)

## పారదర్శకంగా భూముల అమ్మకాలు:హరీష్ రావు



సంగారెడ్డి,జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి:భూముల అమ్మకంపై కాంగ్రెస్, బీజేపీలు అనవసరమైన రాజకీయ రాద్ధాంతం చేస్తున్నాయి అని మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీష్ రావు మాట్లాడారు. భూముల అమ్మకంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కరోనాతో ప్రభుత్వ ఆదాయం తగ్గింది. దీంతో సంక్షేమ పథకాలను కొనసాగించేం దుకు నిరర్ధక ఆస్తులు అమ్ముతామని బడ్జెట్ ప్రసంగంలో చెప్పాము. పూర్తి పారదర్శకంగా భూములు అమ్మటం జరుగుతుంది అని మంత్రి స్పష్టం చేశారు.భూముల అమ్మకాన్ని కావాలని రాద్ధాంతం, రాజకీయ కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్ తన 10 ఏండ్ల పాలనలో 88,500 ఎకరాల భూములు అమ్మారు. తెలంగాణలోని విలువైన భూములు అమ్మి ఆంధ్రాలో ఖర్చు చేశారు. నాడు భట్టి విక్రమార్క ఒక్క మాట మాట్లాడలేదు. ఇప్పుడేమో కావాలని రాజకీయం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం.. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడంతో పాటు 24 సంస్థల నుంచి 45 సార్లు వాటాలను విక్రయించింది. పెట్టుబడుల ఉపసంహరణ చేస్తే ప్రోత్సహకాలు, ప్రైజ్‌లు ఇస్తామని రాష్ట్రాలకు లేఖ రాసింది.. ఆ లేఖను విడుదల చేస్తామని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.



## ఈటల రాజేందర్‌పై మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్

హైదరాబాద్,జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ మంత్రి ఈటల రాజేందర్‌పై రాష్ట్ర మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీజేపీలో చేరిన ఈటలకు కేసీఆర్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. ప్రత్యేక ఎజెండాతోనే ఈటల రాజేందర్ బీజేపీలో చేరారు. బీజేపీతో పాటు రాజేందర్ కూడా మునిగిపోవడం ఖాయం. రాజకీయాల్లో విబేధాలు రావడం సహజమన్నారు. ఈటల మునిగిపోయే పడవ ఎక్కుతున్నారు. నియోజకవర్గ ప్రజలను ఈటల మోసం చేశాడు. బీసీలకు బీజేపీ చేసిందేమిటని ఈటల పలుసార్లు ప్రశ్నించారు. టీఆర్ఎస్ కంటే బీజేపీలో ఏం మంచి చూసి చేరాడో ఈటలకే తెలియాలి. ఈటల చెప్పే మాటలకు, చేతలకు పొంతన లేదు. ఆరోపణలపై విచారణ పూర్తయ్యే వరకు ఈటల టీఆర్ఎస్‌లో ఉండాల్సింది. టీఆర్ఎస్‌ను ఎవరైనా వీడిపోతే (మిగతా 3లో...)

## ఢిల్లీ తరహా అన్‌లాక్

హైదరాబాద్: కరోనా నేపథ్యంలో ఢిల్లీ తరహా అన్‌లాక్ విధానాన్ని తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 తర్వాత ఆంక్షల సడలింపు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. వారం, పది రోజుల పాటు నైట్ కర్ఫ్యూ విధించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. రా.9 నుంచి ఉ.5 గంటల వరకు వారం పది రోజుల పాటు నైట్ కర్ఫ్యూ విధించే అవకాశం ఉంది.వచ్చే నెల నుండి బార్లు, సినిమా హాళ్లు, జిమ్‌లకు 50 శాతం అక్యుపెన్సీతో అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.

## ఆదిలోనే ఈటెల ను కట్టడి చేసిన కమలం

### బిజెపిలో చేరిన ఈటెల – తెలివిగా వ్యవహరించిన ఢిల్లీ పెద్దలు

(వెంకటస్వామి కామెర )



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 14 ప్రజా పాలన :తెలంగాణ ఉద్యమకారుడు మాజీ మంత్రి ఈటల రాజేందర్ బిజెపి తీర్థం పుచ్చుకు న్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యాలయం లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి తరుణ్ చుగ్ సమక్షంలో ఆయన సోమవారం కాషాయపు కండువా కప్పుకున్నారు. ఐతే తెలంగాణలో ఈటెల రాజేందర్ ఎపిసోడ్ ఆసక్తిగా గమనిస్తున్న నాయకులు , ప్రజలు డిల్లీలో బిజెపి నాయకుల తీరు ను ఆసక్తిగా గమనించారు. ఇందుకు ఈటెల రాజేందర్ పార్టీలో చేరుతున్న సందర్భంలో వేదిక పై కనిపించిన దృశ్యం ఈటెల వర్గీయుల్లో అయోమయాని కి గురి చేసిందని చెప్పుకోవచ్చు. ఐతే బిజెపి చాలా తెలివిగా ఒక పొలిటికల్ మెసేజ్ ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**ఆకాశానికెత్తిన రాష్ట్ర నాయకులు**

ఈటల రాజేందర్ ను పార్టీ లో చేర్చుకోవడం కోసం కాంగ్రెస్, బిజెపి లు పోటా పోటీగా ప్రయత్నం చేశారు. కేసీఆర్ తో భంగపడ్డ తెలంగాణ వాదులు ఒకటై కొత్త పార్టీ పెడతారనే ప్రచారం జరిగింది. ఈటేల శిబిరంలో జరిగే చర్చలు ఇక్కడి ప్రజలు ఆసక్తిగా గమనించారు. చివరకు ఈటేల బిజెపి వైపుకు మొగ్గు చూపడంతో ఆ పార్టీ లో ఈటేల స్థానాన్ని గోప్పగా ఊహించారు. ఈటేల కు కేంద్ర మంత్రి ఇస్తారని , బీజేపీకి ఈటేల నే తెలంగాణ సీఎం అభ్యర్థి అని, మరెన్నో ఆసక్తికరమైన చర్చలు జరిగాయి. భారతీయ జనతా పార్టీ ఢిల్లీ పెద్దలు అమీషా, నడ్డా సమక్షంలో పార్టీలో చేరతాడనే చర్చ జరిగింది. అయితే సోమవారం ఈటెల పార్టీలో చేరిన తీరు అక్కడ దృశ్యాలు అయోమయంలో పడేశాయి. ఊహాగానాలు అన్ని ఉత్తుత్తి వేనా అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**బీజేపీ పొలిటికల్ మెసేజ్**

ఒక నాయకుడు పార్టీలో చెరుతున్నాడంటే ఆ నాయకున్ని పార్టీలో చేర్చుకునే వేదిక పై చర్చించడం సర్వసాధారణం. పార్టీలోకి వచ్చే వ్యక్తికి తగిన ప్రాధాన్యత ఇస్తూ పార్టీలో చేర్చుకుంటారు. అయితే రాష్ట్రంలో ఉన్న బిజెపి నేతలు అందరూ దాదాపుగా ఈటెల సమానులే ఉన్న నేపథ్యంలో ఢిల్లీ వెళ్ళి ఢిల్లీ పెద్దల సమక్షంలో పార్టీలో చేరతారని భావించారు. అయితే రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనించిన బీజేపీ పెద్దలు స్థానిక బిజెపి నాయకులు అందరికీ సమ సమాన గౌరవం ఇస్తూ చర్చలకు తావులేకుండా ఒక మెసేజ్ వచ్చింది అని చెప్పుకోవచ్చు. ఈటెల కు బీజేపీ అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది, ఆయన రాకతోనే బీజేపీ బలపడుతుంది అనే వాదనకు చెక్ పెట్టె ప్రయత్నం చేశారు.

**అధికారంలోకి రావడానికి బీజేపీ లెక్క వేరు**

భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడానికి ఉవ్విళ్లూరుతుంది. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం ఆ పార్టీ డిల్లీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. బిజెపి పార్టీ ఉనికి కాపాడుకుంటూ పార్టీ లో నిజాయితీగా పనిచేసే నాయకులకు సముచిత స్థానం కల్పించడం ఆ పార్టీకే చెందుతుంది. బిజెపిలో చేరిన ఈటేలను రాష్ట్ర నాయకుల్లో ఒకరిగా చూస్తాం అనే సందేశాన్ని ఇచ్చినప్పటికీ సందర్భాన్ని ఆయన కు తగిన ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణ లో ప్రయోజనాలు పొందేందుకు బిజెపి ప్రయత్నం చేసే అవకాశం ఉంది. అయితే ఈటేల చేరికతో తెలంగాణలో మరిన్ని చేరికలు జరిగే అవకాశాలున్న నేపథ్యంలో బిజెపి అనుసరించే వ్యూహం కీలకంగా మారే అవకాశం ఉందని చెప్పుకోవచ్చు. ఆదిలోనే ఈటెల ను కట్టడి చేసిన కమలం.

## ఆ పిల్లలను ఆదుకోండి.. కలెక్టర్‌కు కేటీఆర్ ఆదేశాలు



మల్యాల,జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: కరోనాతో తండ్రి మరణించగా, ఓ ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. వారిని ఆదుకోవాలంటూ చేసిన ట్వీట్‌కు మంత్రి కేటీఆర్ స్పందించారు. ఆ ముగ్గురి పిల్లల పట్ల ప్రత్యేక చొరవ చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు కేటీఆర్ ఆదేశాలు జారీ చేశారు.జగిత్యాల జిల్లా మల్యాల మండలం ఓగులపూర్ గ్రామానికి చెందిన భూసి సత్తయ్య గత 2 నెలల క్రితం గల్ఫ్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. సత్తయ్యకు కరోనా సోకడంతో చికిత్స పొందుతూ జూన్ 4 వ తేదీన మృతి చెందాడు. దీంతో సత్తయ్య ముగ్గురు పిల్లలు నిరాశ్రయుల య్యారు. వారి ధీనస్థితిని అర్థం చేసుకున్న నల్లల సాయి కిరణ్ అనే యువకుడు కేటీఆర్ కు ట్విట్టర్లో ట్వీట్ చేశాడు. స్పందించిన మంత్రి కేటీఆర్.. ఆ ముగ్గురు పిల్లలను తక్షణమే ఆదుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్, జిల్లా కలెక్టర్ గుగులోత్ రవికి సూచించారు.

PAY BACK TO SOCIETY SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com





# 20న నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

సిద్దిపేట జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి:సిద్ధిపేట ప్రజలందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ఈ నెల 20 వ తేదీన ముఖ్యమంత్రి కె సి ఆర్ ప్రారంభించనున్నట్లు సిద్ధిపేట కలెక్టర్ పి. వెంకట్రామ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.పాలనా సౌలభ్యం కోసమే ఒకే దగ్గర అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.17 వ తేదీలోగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోని ఫైల్స్,సామగ్రిని నూతన సమీకృత కలెక్టరేట్ లోని కేటాయించిన స్పేస్ లోకి తరలించబోతున్నట్లు ఆయన తెలిపారు .నూతన సమీకృత కలెక్టరేట్ లో ప్రభుత్వ శాఖలకు స్పేస్ కేటాయింపులపై జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, %ఎతీశీ% బి చెన్నయ్య, జిల్లా అధికారులతో చర్చించి శాఖలకు స్పేస్ ను జిల్లా కలెక్టర్ కేటాయించారు.అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా కార్యాలయాలు సమీకృత కలెక్టరేట్ లో కి తప్పనిసరిగా రావాల్సిందే నని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజల సౌకర్యార్థం ప్రో క్యూర్ మెంట్ శాఖలు ఒక దగ్గర, వెల్ఫేర్ శాఖలు ఒక దగ్గర, స్త్రీలు, వృద్ధులు వికలాంగులు శాఖల కార్యాలయాలు గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటు చేశామన్నారు.చిన్న ప్రభుత్వ శాఖలన్ని ఒకే దగ్గర ఉండబోతున్నట్లు ఆయన తెలిపారు. కొరత ఉన్న ఫర్నిచర్ ను వెంటనే సమకూర్చాలని %= ఉదీ% అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల జిల్లా అధిపతులు వెంటనే తమ కార్యాలయాలలోని ఫైల్స్, బీరువాలు, చైర్ లు నూతన సమీకృత కలెక్టరేట్ కు తరలించాలని అన్నారు. ప్రభుత్వ శాఖల తాజా రిపోర్ట్ ను,అధికారులు బేసిక్ డిస్ట్రిక్ట్ డేటా, శాఖల సంక్షిప్త సమాచారం వెంటనే సిద్ధం చేసి %జూా% కు అందివ్వాలన్నారు. జిల్లా కార్యాలయం ను కొత్త సమీకృత కలెక్టరేట్ కు మారుస్తున్నందున ప్రజల సత్వర అవసరాలు, ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం ఒక అధికారినీ ప్రత్యేకంగా ప్రస్తుతం ఉన్న కార్యలయం ఈ నెల 20 వ తేదీ వరకు అందుబాటులో ఉంటారని కలెక్టర్ పి. వెంకట్రామ రెడ్డి తెలిపారు .

## వలస కార్మిక పిల్లలకు చేయూత....



ఖమ్మం జూన్ 14. ప్రజాపాలన (ప్రతినిధి. )దిక్కులేని వారికి దేవుడే దిక్కు అన్నారు పెద్దలు ఆ మాటలకు అద్దం పట్టే విధంగా నమస్తే సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ సభ్యులు వలస కార్మిక పిల్లలకు చేయుతనిస్తున్నారు.ఖమ్మం నగరం తోపాటు జిల్లా లోని ఇతరప్రాంతాల్లో ప్రతినిత్యం సేవలందిస్తున్నరు.వలస కార్మికుల పిల్లలకు పౌష్టిక ఆహారం అందించటం తోపాటు ఇతర సహకారాలను అందిస్తున్నారు.ఇటుక బట్టిలు, వలస కూలీలు, దినసరి కార్మికుల పిల్లలకు పౌష్టిక ఆహారం అందింస్తూ నిరంతర సేవకార్యక్రమలను నమస్తే సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ సభ్యులు నిర్వహిస్తున్నారు.లాక్ డౌన్ కొనసాగుతున్నందున నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాల చేపట్టారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం లోని మారెమ్మ గుడి వద్ద సాగర్ కెనాల్ . వెంపటి నగర్, వరంగల్ క్రాస్ రోడ్, ఎదులాపురం ప్రాంతాల్లో తాత్కాలిక నివాసలు ఏర్పాటు చేసుకున్న వారి పిల్లలకు మొలకలను అందించారు..ఈ సందర్భంగా సంస్థ ఆర్గనయజర్ గంగదేవి నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రోజు ఒక నెల వరకు అల్పాహారం, స్నాక్స్, భోజనం ఏదో ఒకటి పిల్లలకు అందచేస్తామన్నారు. లాక్ డౌన్ సమయం లో ఇబ్బందులు పడకుండా తమ సంస్థ ఆధ్వర్యంలో సేవాలందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో తెలకలపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చందమామ ఫౌండేషన్ కు ఆర్ధిక సహాయం..



పాలేరు జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) +ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కరోనా మహమ్మారి నేపథ్యంలో నేలకొండపల్లి మండలంలోని కరోనా బాధిత కుటుంబాలకు (వంట చేసుకో లేని వారికి) చందమామ ఫౌండేషన్ నేలకొండపల్లి వారు ఉచిత భోజనాన్ని అందజేస్తున్నందున మల్లెం పల్లి వెంకటేశ్వరరావు గారు (విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కోదాడ )మరియు వారి కుమారులు,రాము, డాక్టర్ శ్యామ్ గార్లు హైదరాబాద్ వారు రూపాయలు 12700 ఆర్థిక సహకారం ఏటుకూరి రామారావు ద్వారా చందమామ ఫౌండేషన్ వారికి అందజేయడం జరిగింది.

## ప్రభుత్వం భూములమ్మొద్దు .. పరిరక్షించాలి..:కిసాన్మోర్చా జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి



నెల్లికుదురు జూన్ 14(ప్రజా పాలన )ప్రభుత్వాలు ప్రభుత్వ భూములను పరిరక్షించాలి కానీ అమ్మ వద్దని బిజెపి కిసాన్మోర్చా జిల్లా అధ్యక్షులు బీరవెల్లి సురేందర్ రెడ్డి ప్రభుత్వానికి హితవు పలికారు.సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంపదను సృష్టించలేక ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం హాస్యాస్పదం అన్నారు.తెలివైన ప్రభుత్వాలు సంపదను సృష్టించి ప్రజా సంక్షేమానికి తాటు పడతాయని,ప్రభుత్వ(ప్రజల)భూములు అమ్మి పాలన చేయడం విడ్డూరమన్నారు.గత ప్రభుత్వాలు సమైఖ్య సర్కార్ తో సహా ప్రభుత్వ భూముల అమ్మకం జోలికి పోకుండా కాపాడితే పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం భూములు అమ్మకానికి పెట్టడం అత్యంత దారుణం అన్నారు.న్యాయస్థానాలు జోక్యం చేసుకుని భూముల అమ్మకుండా ఆదేశాలు ఇవ్వాలని,అదే సమయంలో ప్రతిపక్ష పార్టీలు మేధావులు ప్రభుత్వ తీరును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఈటల రాజేందర్ పై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత మాజీ మంత్రి ఈటల రాజేందర్ బీజేపీలో చేరడం సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని,ఆయన చేరికను స్వాగతిస్తున్నట్లు తెలిపారు.ఆయనతోపాటు పార్టీ మండల అధికార ప్రతినిధి వెలు కూచి నాగయ్య శాస్త్రి,దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు:డిసిపి ఉదయ్ కుమార్ రెడ్డి



బెల్లంపల్లి జూన్ 14 ప్రజా పాలన ప్రతినిధి: ప్రభుత్వ నిషేధిత పురుగుల మందులు గాని విత్తనాలు గాని గుట్కాలు గాని విక్రయించినట్లు అయితే చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని మంచిర్యాల డిసిపి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం నాడు బెల్లంపల్లి రూరల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుట్కాలు నకిలీ విత్తనాలు కలిగి ఉన్న, అమ్మిన, వ్యక్తులపై పీడీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని తెలిపారు, తొలకరి సీజన్ ప్రారంభం కాబట్టి రాబోయే రోజులు చాలా కీలకమని ఎరువులు విత్తనాలు సరఫరా చేసే దుకాణాలపై నిఘా ఉంచాలని పాత నేరస్తుల పై ఎప్పటికప్పుడు వారి కదలికలను గమనిస్తూ ఉండాలన ఎరువులు విత్తనాలు నిల్వ చేసే గోదాములు ఎక్కడెక్కడ ఉన్నాయో సరఫరా ఎలా జరుగుతున్నాయో నిఘా ఉంచాలని సూచించారు, స్థానిక పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్రస్థాయి టాస్క్ ఫోర్స్ ఇంటెలిజెన్స్ అధికారులు వచ్చి నకిలీ విత్తనాలను మందులను గుట్కాలను పట్టుకుంటే సంబంధిత పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి ఏసీపి రెహమాన్ బెల్లంపల్లి రూరల్ సిఐ కే జగదీష్ మందమర్రి సర్కిల్ ఇన్ స్పెక్టర్ ప్రమోద్ రావు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబురావు బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ ముస్కే రాజు బెల్లంపల్లి డివిజన్ ఎస్సైలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై బస్తీబాట నిర్వహించిన డివిజన్ బీజేపీ అధ్యక్ష్యులు రాజు శెట్టి కురుమ



శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి :, లింగంపల్లి గ్రామం లో ప్రజా సమస్యల పై ఈరోజు శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ అధ్యక్ష్యులు రాజు శెట్టి కురుమ బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు, గ్రామంలో చాలా రోజుల నుండి పొంగి పొర్లుతున్న డ్రైనేజ్ లైన్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి తనిఖీ చేసి, సమస్యను ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ గారు వెంటనే సంబంధిత ఏరియా సూపర్వైజర్ తో మాట్లాడి సమస్యను అతి త్వరలో పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీరటి చంద్రమోహన్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్య కుర్మా, భీమాని విజయ లక్ష్మి సత్య నారాయణ, సాయి వెంకట్ గౌడ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కరోనా పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన...... కార్పొరేటర్ బాలు నాయక్, కోఆప్షన్ సభ్యుడు ఎస్కే ఖలీల్ పాషా



బాలపూర్:జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా పాజిటివ్ వచ్చినవారు, మనోధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని స్థానిక కార్పొరేటర్ బాలు నాయక్ పేర్కొన్నారు.బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 వ డివిజన్ బాలాజీ నగర్ లో సోమవారం నాడు కరోనా పరీక్ష కేంద్రాన్ని ఒకరోజు ఉచితంగా కార్పొరేటర్ బాలునాయక్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖలీల్ పాషా మారి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సాంబశివ సలహాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ.... కరోనా విపరీతంగా వ్యాప్తి చెందుతున్న సందర్భంగా బాలాజీ నగర్ లో ఇప్పటివరకు 8 పాజిటివ్ గా నిర్ధారణ కావడంతో ఒక రోజు పరీక్ష కేంద్రాన్ని డివిజన్ లో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని స్థానికులు అన్నారని చెప్పారు. ఇట్టి పరీక్షల ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కార్పొరేటర్ తెలిపారు. కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖలీల్ భాషా మాట్లాడుతూ..... పాజిటివ్ నిర్ధారణ అయినవారు భయపడ వద్దు సకాలంలో మందులు వాడి, జాగ్రత్తలు తీసుకుంటే కరోనా నుండి బయట పడవచ్చుని అన్నారు. కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయినవారికి మారి స్వచ్ఛంద సంస్థ అందించే డ్రై రేషన్ కిట్ ఉపయోగపడుతుందని చెప్పిరు. ఆ సంస్థ సిబ్బందికి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సాంబశివ, ల్యాబ్ టెక్నీషియన్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాషాయ కండువా కప్పుకున్న ఈటల

(మొదటి పేజీ తరువాయి)

తిప్పుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డి తదితర బీజేపీ నేతలు పాల్గొన్నారు.

**తెలంగాణలో బీజేపీ విస్తరణకు ప్రయత్నిస్తా**

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ విస్తరణకు తాను ప్రయత్నిస్తానని మాజీ మంత్రి ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. పార్టీ ఇచ్చిన పనిని పూర్తి చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో బీజేపీ పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తామన్నారు. పార్టీని పటిష్టస్థితికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ విస్తరణకు తాను ప్రయత్నిస్తానని మాజీ మంత్రి ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. పార్టీ ఇచ్చిన పనిని పూర్తి చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో బీజేపీ పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తామన్నారు. పార్టీని పటిష్టస్థితికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. బీజేపీ విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానన్నారు. రాబోయే రోజుల్లో అన్ని జిల్లాల నుంచి బీజేపీలోకి చేరికలుంటాయని వెల్లడించడం గమనార్హం. తనను చేర్చుకున్నందుకు బీజేపీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు వెల్లడించారు.దానికంటే ముందు%ొా%కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ..ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీదే అధికారమని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారనట్లు తెలిపారు.

2021, జూన్ 14వ తేదీ సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో ఈటల ఢిల్లీకి వెళ్లారు. పార్టీలో చేరిన వారికి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ తరుణ్ చుగ్ పార్టీ సభ్యత్వం ఇచ్చారు. ఈటలతో పాటు.. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ తుల ఉమ, మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్, టీఎంయూ నేత అశ్వత్థామ రెడ్డి సహా.. మరికొందరు నాయకులు.. కాషాయ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్, పార్టీ ఎంపీలు ధర్మపురి అరవింద్, సోయం బాపురావు, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎమ్మెల్యే రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇంటికి ఈటెల రాజేందర్ బృందం వెళ్లనుంది.

## మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా: మాజీ ఎంపీ పొంగులేటి



ఖమ్మం జూన్ 14 ప్రజా పాలన ప్రతినిధి :వైరా: మీ కష్టసుఖాల్లో కుటుంబ సభ్యుడిగా పాలుపంచుకుంటానని ఖమ్మం మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. వైరా మునిసిపాలిటీ తోపాటు గండగలపాడు గ్రామాల్లో సోమవారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. వైరా మునిసిపాలిటీలో తండ్రిని కోల్పోయి బాధపడుతున్న మాజీ ఉప సర్పంచ్ రాజారావు కుటుంబాన్ని పరామర్శించారు. రాజారావును పరామర్శించి మనోధైర్యం కల్పించారు. భార్య మరణంతో బాధపడుతున్న ఐజే రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతి చెందిన శీతారత్నం కుటుంబాన్ని పరామర్శించారు. శీతారత్నం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కుమారుడి మరణంతో బాధపడుతున్న గండగలపాడు గ్రామానికి చెందిన దేవబత్తిని ప్రసాద్ను పరామర్శించారు. కుమారుడి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తండ్రి మరణంతో బాధపడుతున్న టీఆర్ఎస్ నాయకులు మేడిశెట్టి కృష్ణను పరామర్శించారు. అధైర్య పడవద్దని పొంగులేటి శ్రీనివాసరెడ్డి మనోధైర్యం కల్పించారు. మాజీ ఎంపీ పొంగులేటి వెంట రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటి చైర్మన్ సూతకాని జైపాల్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దార రాజశేఖర్, రామలయ చైర్మన్ పోలా శ్రీనివాసరావు, నాయకులు మిట్టపల్లి నాగి, చింతనిప్పు మురళి, గొల్లపుడి హరినాథ్ బాబు, కొల్లి రమేష్, మరికంటి శివ, వీరబాబు, బండారు తిరుపతిరావు, తాజోద్దీన్, ఇండ్ల గోపాల్రావు తదితరులు ఉన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ పమేలా సత్పతి....



జూన్ 13 ప్రజాపాలన ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పమేలా సత్పతి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల కాలం పాటు యాదాద్రి జిల్లా కలెక్టర్గా సుదీర్ఘకాలం పనిచేసిన అనితారామచంద్రన్ నుంచి సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అమలు చేస్తామన్నారు. నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలు కాలం పని చేసి జిల్లా అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన అనితారామచంద్రన్ నుంచి బాధ్యతలు తీసుకోవడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన బాధ్యతలు నెరవేరుస్తారని యాదాద్రి దేవాలయ అభివృద్ధి తో పాటు, హరితహారం, పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలను అమలు చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తఆన్నారు. వరంగల్ మున్సిపల్ కమిషనర్ గాను భద్రాచలం సబ్ కలెక్టర్ గా పనిచేసిన కాలంలో సాధించిన అనుభవాలను ఉపయోగించుకొని, తమ విధులను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను నిర్ణయాలను కచ్చితంగా అమలు చేయడమే తమ కర్తవ్యం అన్నారు. ప్రతిష్టాత్మక దేవాలయం యాదాద్రి లో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

సంతృప్తిగా వెళ్తున్నా.... అనితా రామచంద్రన్...

నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల కాలం పాటు పని చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు అనితా రామచంద్రన్ తెలిపారు. నూతన జిల్లా కలెక్టర్ కు వచ్చిన పమేలా సత్పతి సోమవారం అనితారామచంద్రన్ అప్పగించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా సుదీర్ఘకాలం పని చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎంతో సహకరించారని, అధికారులు తోడ్పాటు మరువలేనిదని అన్నారు. తాను పనిచేసిన కాలంలో మల్కాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి, బస్వాపూర్ నృసింహ జలాశయం, భునాదిగానే కాల్వ, ఎయిమ్స్ సిసిఎంబి తదితర ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు భూసేకరణ ఎంతో సంతృప్తినిచ్చింది అన్నారు. యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనుల విషయంలో రింగ్ రోడ్డు పనులకు భూసేకరణ కోసం ఇల్లు కోల్పోయిన వారికి పరిహారం చెల్లింపులో ఒప్పుకోనందు న ఎంతో బాధపడ్డానని, చివరికి వారు ఒప్పుకున్న ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చి అమలు చేశానని, పల్లె, పట్టణ ప్రగతి జిల్లాలో ధాన్యం సేకరణ గణనీయంగా చేపట్టినట్లు తెలిపారు. సుమారుగా జిల్లాలో 15 వేల ఎకరాల భూ సేకరణ చేపట్టినట్లు తెలిపారు. బాధ్యతలతో ఒత్తిడి ఉన్నప్పటికీ ఒకే కుటుంబం లాగా కలిసి పనిచేసి జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఖీమ్యా నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన తెలంగాణ సంపత్



మేడిపల్లి, జూన్14 (ప్రజాపాలన ప్రతినిధి) : మాజీ మంత్రి తెలంగాణ ప్రజా నాయకుడు ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా కండువా కప్పి బీజేపీ పార్టీలోకి తెలంగాణ సంపత్ ను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, వివేక్ వెంకటస్వామి, ధర్మపురి అరవింద్, డీకే అరుణ, రమేష్ రాథోడ్ తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ఆర్డీవో రమేష్ పరిశీలన

నెల్లికుదురు జూన్ 14(ప్రజా పాలన)మండలంలోని మేఛ రాజు పల్లి,ఎర్రబెల్లి గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తొర్రూర్ ఆర్ డి ఓ ఎల్.రమేష్ కుమార్ సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కాటా పెట్టిన ధాన్యాన్ని త్వరత్వరగామిల్లులకు చేరవేసేందుకు లారీలు రావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు రైతులకు పలు సూచనలు చేశారు. వీలైతే రైతులు కూడా తమ ధాన్యాన్ని ట్రాక్టర్లలో మిల్లర్లకు తరలించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు,తహసిల్దార్ అనంతుల రమేష్ కుమార్,

## ఏవో రవీందర్ రెడ్డి ని పరామర్శించిన యాలాద్రి



నెల్లికుదురు జూన్ 14(ప్రజా పాలన)నెల్లికుదురు మండల ఏవోనెల కుర్తి రవీందర్ రెడ్డి కి ఇటీవల మాతృవియోగం కావడంతో తొర్రూరు ఎఎంసి వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి రవీందర్ రెడ్డి ని,కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారంరవీందర్ రెడ్డి స్వగృహం నరసింహుల పేట మండలం జయపురం గ్రామానికియాలాద్రి వెళ్లి ఏవో కు ధైర్యవచనాలు చెప్పారు. ఆయనతోపాటు పాపిరెడ్డి, నరసింహారెడ్డి, వంగాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసే ప్రదేశాలలో లో స్త్రీలను,బాలికలను లైంగిక వేధింపులకు గురి చేయడం చట్టరీత్యా నేరం



దంతాలపల్లి, జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి:పనిచేసే ప్రదేశాలలో లో స్త్రీలను,బాలికలను లైంగిక వేధింపులకు గురి చేయడం చట్టరీత్యా నేరమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ -డాక్టర్ పరికిపండ్ల అశోక్, మరియు జిల్లా సంక్షేమ అధికారి -సబిత అన్నారు. దంతాలపల్లి మండల ప్రభుత్వఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఏర్పాటుచేసిన లైంగిక వేదింపుల నిరోధక అవగాహన కార్యక్రమంలో డాక్టర్ అశోక్ ,సబిత ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ పనిచేసే కార్యాలయాలలో మానసికంగా , భౌతికంగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా గాని వేధింపులకు గురిచేయడం చట్టరీత్యా నేరమని, ఇట్టి చర్యలను పర్యవేక్షించుట కొరకు జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్ గా జిల్లా అధికారులు మెంబర్లుగా జిల్లాస్థాయి కమిటీ, మరియు స్థానికంగా పదిమంది పని చేసే ప్రతి ఆఫీసులో స్థానిక కమిటీలు పనిచేస్తున్నాయని తెలిపారు. పనిచేసే ప్రదేశాలలో స్త్రీలకు రక్షణ, స్నేహిత భావాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపులపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తయారుచేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాలాజీ, స్టాఫ్ నర్సులు లు, వైద్య సిబ్బంది అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు......

## తనిఖీల్లో పట్టుబడిన 6.50 లక్షల పొగాకు ఉత్పత్తుల దహనం

**నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై పెద్దపల్లి పోలీసులు కొరడా ఝుళిపించారు**



మంచిర్యాల, జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: గత కొన్ని రోజులుగా రామగుండం సిపి సత్యనారాయణ గారు కమిషనరేట్ పరిధిలో ఒక్క గుట్కా ప్యాకెట్ కనబడ వద్దని ఆదేశాలు మేరకు గత ఐదు రోజులుగా నా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ విభాగం ప్రత్యేక దాడులు నిర్వహించి లక్షలాది రూపాయల గుట్కా స్వాధీనం చేసుకోవడంతో పాటు పలువురిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. సోమవారం రామగుండం సి పి సత్యనారాయణ ఆదేశాల మేరకు విక్రయదారుల నుండి స్వాధీనం చేసుకున్న 6.50 లక్షల రూపాయల విలువ గల నిషేధిత పొగాకు ఉత్పత్తులను డిసిపి కార్యాలయం సమీపంలోని మైదానంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా డీసీపీ రవీందర్ మాట్లాడుతూ... పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఈ విషయాన్ని వ్యాపారులు గ్రహించి నిషేధిత వ్యాపారాన్ని పూర్తిగా మానుకోవాలి. లేదంటే కఠిన చర్యలు తప్పవు అని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. పెద్దపల్లి జిల్లాలో నిషేధిత ఉత్పత్తుల అమ్మకాలు సాగిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ సిఐ లు ప్రదీప్ కుమార్, ఇంద్రసేన రెడ్డి తో పాటు ఎస్ఐలు పాల్గొన్నారు.

## కియా కార్లపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సెటైర్లు



జగిత్యాల,జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: కియా కార్లపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సెటైర్లు విసిరారు. కియా కార్లు లేకపోతే అదనపు కలెక్టర్లు పని చెయ్యరా అంటూ యెద్దేవా చేశారు. కియా కార్ల డీలర్‌గా కేసీఆర్ పని చేస్తున్నారని అన్నారు. మొన్నటి దాకా కేసీఆర్ ఇన్నోవా డీలర్, ఇప్పుడు కియా డీలర్ అని వ్యాఖ్యలు చేశారు. కలెక్టర్ల స్థాయిని తగ్గించి అడిషనల్ కలెక్టర్ల స్థాయి పెంచారన్నారు. కార్లను కొనేందుకు ఎవడబ్బ సొమ్ము అది అని ప్రశ్నించారు. కియా కార్లతో పాలన పరుగులు పెడుతుందా అని నిలదీశారు. కలెక్టర్లకు ఇస్తే చాలా.. నాలుగో తరగతి ఉద్యోగుల కనీస వసతులు ఆలోచించవా అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మొక్కలు పెంచుదాం, భావితరాల ను కాపాడుకుందాం



మందమర్రి జూన్ 14 ప్రజాపాలన ప్రతినిధి :మందమర్రి ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ ఆవరణలో మందమరి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సోమవారం మొక్కలు నాటారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మన చుట్టూ ఉన్న ప్రదేశాలు పచ్చదనంతో నిండి ఉన్నట్లయితే వాయు కాలుష్యం కాకుండా మొక్కలు తోడ్పడతాయని స్వచ్ఛమైన ప్రాణవాయువు అందిస్తాయని ఇప్పుడు మనం నాటిన మొక్కలు భావితరాలకు ఫలాలను అందిస్తాయని నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు అలాగే సింగరేణి వ్యాప్తంగా నిన్న నిర్వహించుకున్న మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమం మన మందమరి ఏరియాలో విజయవంతంగా నిర్వహించుకున్నాం అని మందమర్రి ఏరియాలోని యువ ఉద్యోగులందరూ ముందుకు వచ్చి వ్యాక్సిన్ తీసుకున్నారని అలాగే మిగిలిన ఉద్యోగులందరూ త్వరగా తీసుకునేందుకు ముందుకు రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్ శ్రీనివాసులు, పర్యావరణ అధికారి ప్రభాకర్, సివిల్ ఈ ఈ జయ ప్రకాష్ , ఆఫీస్ ఇంచార్జ్ రాజేందర్, మరియు సివిల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లంపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు అఖిలపక్షం నిరసన



బెల్లంపల్లి జూన్ 14 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణం లోని ప్రభుత్వ భూములను కాపాడాలని కబ్జాకు గురైన సింగరేణి ఆసుపత్రి ముందు ఉన్న ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని, కెమికల్ భవనాల వెనుక ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని పట్టణ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం నాడు స్థానిక తహాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని తాసిల్దార్కు ఇప్పటి వరకు అఖిల పక్షం అద్వర్యంలో చాల భూముల మీద ఫిర్యాదులు చేసినామని కాని ఒక్క విషయంలో కుడా అధికారులు స్పందించలేదని ప్రతీ కబ్జాలో రెవెన్యూ అధికారుల చేతి వాటం,వాటాలు ఉన్నాయని స్పష్టం అవుతూందని,ఈ అక్రమ కట్టడాలు ఆపని ఎడల ఈ స్థలాలలో అఖిల పక్షం నాయకుల ము అందరమూ నిరాహార దీక్షకు కూర్చుంటమని ఈ పోరాటం ఎంత వరకైన కొనసగిస్థమాని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులుఎం, సూరిబాబు తెలంగాణ పీసీ సి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే, ఏ, శ్రీదేవి,చిప్ప నరసయ్య సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు, మిట్టపెల్లి వెంకటస్వామి సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు,చిన్న రాజం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి,గెల్లీ జయరాం యాదవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,దాసరి దానయ్య తెలంగాణ భవన నిర్మాణం సంఘం అధ్యక్షులు, ఎల్తూరి శంకర్ తెలంగాణ భవన నిర్మాణ సంఘం పదానకార్యదర్శి,పోచంపల్లి హరీష్ బెల్లంపల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,బర్రె మధునయ్య మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు,రాజారామ,పాముల రాజలింగం,ఆడెపు మహేష్ బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,పసుపులేటి రాజేష్,రామ బ్రహ్మం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఉపాధ్యక్షులు,మారేలి శ్రీనివాస్,ఆడెపు రాజమొగిలి సిపిఐ,రత్నం రాజన్న, గుండేటి సదానందం,బొంతు లక్ష్మీనారాయణ, రాజేందర్ సిపిఐ,ఉప్పల శంకర్ సిపిఐ, పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్ నేటికి పది రోజులు పూర్తి





బాలపూర్, జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: సూపర్ స్ప్రైడర్ వారికి వ్యాక్సినేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పది రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవంతంగా మున్సిపాలిటీ కార్పొరేషన్ వివిధ శాఖల అధికారులు దిగ్విజయం చేసినందుకు పలు సెంటర్ల ప్రజా ప్రతినిధులు విధినిర్వహణలో పాల్గొన్న వారికి శాలువాతో సన్మానించి బహుమతులతో సత్కరించారు. బాలపూర్ మండలం లోని బాలపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు బాలపూర్ మండలంలో మూడు వ్యాక్సినేషన్ సెంటర్లు ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మొదటి రోజు ప్రారంభించి సూపర్ స్ప్రైడర్ వారికి పది రోజులు వ్యాక్సినేషన్ ఏ సెంటర్ లో ఎక్కడ సూపర్ స్పెండర్ వారికి అంతరాయం లేకుండా విధినిర్వహణలో చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వారు వెల్లడించిన ప్రకారంగా బడంగ్ పేట్ కార్పొరేషన్ లోని జిల్లా పరిషత్ పాఠశాల వ్యాక్సిన్ సెంటర్లో 8098 సూపర్ స్ప్రైడర్ వారికి వేశామని, మీర్ పేట్ కార్పొరేషన్ లోని జిల్లెల్గుడా చల్లా లింగారెడ్డి ఉన్నత పాఠశాలలో వ్యాక్సిన్ సెంటర్లో 7666 సూపర్ స్ప్రైడర్ వారికి వేశామని, అదేవిధంగా జల్ పల్లి మున్సిపాలిటీ జిల్లాపరిషత్ పాఠశాలలో 2942 సూపర్ స్ప్రైడర్ వారికి వేశామని చెప్పారు. వ్యాక్సినేషన్ వేసుకున్న వారందరూ కరోనా ను కట్టడి చేయాలని ప్రతి ఒక్కరూ సహకరించినందుకు విధి నిర్వహణ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేషన్ అధికారులు మాట్లాడుతూ...... ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది వారు విశ్వాసనీయత కలిగి శ్రద్ధతో విధి నిర్వహణ నిర్వహించి, సూపర్ స్ప్రైడర్ వారికి ధైర్యం నమ్మకం వరస కలిగించారనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మీర్ పేట్ కార్పొరేషన్స్ కమిషనర్లు కృష్ణమోహన్ రెడ్డి, సుమన్ రావు, డీ ఈ అశోక్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, డి ఇ గోపీనాథ్, ఏ ఈ కృష్ణయ్య, ఆరో ఓ అంజయ్య, కార్పొరేషన్ అధికారులు, జల్ పల్లి చైర్మన్, వైస్ చైర్మన్ కార్పొరేషనల మేయర్స్, డిప్యూటీ మేయర్స్, ప్రజా ప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రఘుకు బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

ఆయనను హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరిలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల రఘు ఓ టీవీ వేదికగా హుజూర్‌నగర్ ఎమ్మెల్యేను దూషించారని ఆరోపిస్తూ మఠంపల్లి మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు అప్పట్లో ఫిర్యాదు చేయగా అప్పుడే పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ 504 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. గుర్రంబోడుతండా ఘటన, ఎమ్మెల్యేను దూషించిన ఘటనను కలుపుకొని రఘుపై మఠంపల్లి పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేశారు.

## ఈటల రాజేందర్‌పై మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

వారికే నష్టం. గుంపును వదిలి అడవిలోకి పోతే.. మృగాల పాలవుతారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దూసుకుపోతోంది. ఏ రాష్ట్రం కూడా తెలంగాణతో పోటీ పడే పరిస్థితి లేదు అని మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

## భయపడవద్దు.. ధైర్యముగా ఉండండి.: డా. కోట రాంబాబు

మధిర ప్రజా పాలన ప్రతినిధి 14వ తేదీకృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్ ను మరియు హోమ్ ఐసోలేషన్ లో ఉన్న కరోనా బాధితులను పరీక్షించిన డా కోట మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్ ను ఖమ్మం జిల్లా దిశ కమిటీ సభ్యులు, కె వి ఆర్ హాస్పిటల్ అధినేత డా కోట రాంబాబు సందర్శించారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
MASTER KEY TV NEWS FOR EQUALITY
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 15, జూన్ 2021

# ఈ నిరంకుశ అధికార కేంద్రీకరణపై పోరాడాలి

మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫెడరలిజంపై, రాష్ట్రాల హక్కులపై దాడులు మొదలయ్యాయి. మొదటగా 370వ అధికరణను రద్దు చేయడం ద్వారా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ దాడి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, సమాఖ్యవాదం లోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తూ వచ్చింది. దాడి ప్రధానంగా మూడు విధాలుగా వుంటోంది. అవి, సమాఖ్యవాదానికి సంబంధించిన రాజ్యాంగ సూత్రాలు, సమాఖ్య వాదంలోని ఆర్థిక కోణాలు, కేంద్ర-రాష్ట్ర సంబంధాల రాజకీయ పునాది పైన వుంటోంది. ఫెడరల్ వ్యవస్థపై, రాష్ట్రాల హక్కులను ఉల్లంఘించడంపై ఏదో ఒక రకంగా దాడి చేయకుండా రోజు గడవడం లేదు. ఒక రోజు, కేంద్రం ఏకపక్షంగా వ్యాక్సిన్ విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం ప్రకారం రాష్ట్రాలే వ్యాక్సిన్లను సమకూర్చుకోవాలి. వాటికయ్యే ఆర్థిక భారాన్ని భరించాలి. మరో రోజు, పశ్చిమ బెంగాల్ చీఫ్ సెక్రటరీని ఆయన పదవీ విరమణ రోజునే ఢిల్లీకి వచ్చి రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఇంకోసారి, ఇళ్ళ వద్దకే రేషన్‌ను అందించేందుకు ఢిల్లీ ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కేంద్రం రంగంలోకి దిగింది. మరో సందర్భంలో, గ్రామీణాభివృద్ధి నిధుల కింద పంజాబ్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన వందల కోట్ల రూపాయల చెల్లింపులను కేంద్రం నిలిపివేసింది. వ్యవసాయ చట్టాల పట్ల వ్యతిరేకత వ్యక్తం చేసినందుకు ప్రతీకారం ఇది. కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించేందుకై రాష్ట్ర ప్రభుత్వాలను పక్కకు నెట్టి 19 రాష్ట్రాల జిల్లా మేజిస్ట్రేట్లతో ప్రధాని రెండుసార్లు సమావేశాలు నిర్వహించారు. ప్రధాని మోడీకి ఏ మాత్రమూ తగ్గని రీతిలో, కేంద్ర విద్యాశాఖ మంత్రి కూడా రాష్ట్రాల విద్యా మంత్రుల భాగస్వామ్యం లేకుండానే నూతన విద్యా విధానం అమలుపై రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ జాబితాకు అంతం వుండదు. రాజ్యాంగబద్ధమైన కేంద్ర-రాష్ట్ర సంబంధాలను ఉల్లంఘించడమైనా కావచ్చు. లేదా రాష్ట్రాల ఆర్థిక వనరులను దోపిడీ చేయడమైనా కావచ్చు. లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయాల్లో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్ల రాజకీయ జోక్యమైనా కావచ్చు. ఇవేమీ అప్పుడప్పుడూ జరిగే సందర్భాలు లేదా ఉల్లంఘనలు కాదు. రాజ్యాంగంలోని సమాఖ్య నిబంధనలపై పద్ధతి ప్రకారం జరుగుతున్న దాడి ఇది. నిరంకుశ అధికార కేంద్రీకరణతో రాష్ట్రాల హక్కులను కాలరాయడమే. కరోనా మహమ్మారి తలెత్తిన తర్వాత, విపత్తు నిర్వహణా చట్టం, అంటువ్యాధుల నివారణా చట్టం నిబంధనలు అమల్లోకి వచ్చిన తర్వాత ఈ తరహా దాడులు మరింత పెరిగాయి. మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫెడరలిజంపై, రాష్ట్రాల హక్కులపై దాడులు మొదలయ్యాయి. మొదటగా 370వ అధికరణను రద్దు చేయడం ద్వారా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ దాడి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు, సమాఖ్యవాదం లోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తూ వచ్చింది. దాడి ప్రధానంగా మూడు విధాలుగా వుంటోంది. అవి, సమాఖ్యవాదానికి సంబంధించిన రాజ్యాంగ సూత్రాలు, సమాఖ్య వాదంలోని ఆర్థిక కోణాలు, కేంద్ర-రాష్ట్ర సంబంధాల రాజకీయ పునాది పైన వుంటోంది. రాష్ట్రాలకు సంబంధించిన అంశాలుగా రాజ్యాంగం పేర్కొన్నవాటిలో కేంద్రం జొరబడిన విధానం మూడు వ్యవసాయ చట్టాలను ఆమోదించిన తీరులో కనబడుతోంది. వ్యవసాయం, వ్యవసాయ మార్కెటింగ్ రాష్ట్రాల అంశాలైనప్పటికీ వాటిని ఉల్లంఘించింది. ఈ ఏడాది మార్చిలో ఆమోదించిన ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంత (సవరణ) చట్టంలో కూడా మనం దీన్ని చూడవచ్చు. రాష్ట్రాల అధికారాలకు సంబంధించి రాజ్యాంగబద్ధమైన అమరికను తీవ్రంగా ఉల్లంఘించారు. లెఫ్టినెంట్ గవర్నర్‌ను 'ఢిల్లీ ప్రభుత్వం'గా ప్రకటించారు. రాష్ట్ర అసెంబ్లీ అధికారాలు, అధికార పరిధిని మరింతగా తగ్గించి వేశారు. విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో రాష్ట్రాల విధానపరమైన అంశాలను నిర్దేశించేందుకు కేంద్ర ప్రాయోజిత పథకాలను ఉపయోగించడం మరింత వేగంగా కొనసాగుతోంది. రాష్ట్రాల ఆర్థిక పరిధులు మరింతగా కుదించివేయబడుతున్నాయి. రాష్ట్రాలకు వున్న పన్నుల విధింపు అధికారాలను వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) వ్యవస్థ లాగేసుకుంది. వీటన్నింటికన్నా గత రెండేళ్ళలో, రాష్ట్రాలకు ఇవ్వాల్సిన జిఎస్‌టి బకాయిలను చెల్లించడానికి కేంద్రం తిరస్కరిస్తోంది. జిఎస్‌టి ఆదాయాలు పడిపోయినందున రాష్ట్రాలకు చట్టబద్ధంగా ఇవ్వాల్సిన నష్టపరిహార మొత్తాలే ఇవి. వీటిని ఇవ్వడం లేదు. గత రెండు ఆర్థిక సంఘాలు...కేంద్రం ప్రవేశపెట్టిన అదనపు నిబంధనలపై పనిచేశాయి. ఇవి కేంద్రం, రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధంగా నిర్ణయించిన వనరుల విభజనకు వివిధ రకాల షరతులను అక్రమంగా జోడించాయి.

కరోనా మహమ్మారి ప్రబలిన నేపథ్యంలో, రాష్ట్రాల ఆర్థిక సంక్షోభం మరింత పెరిగిపోయింది. రుణాల పరిమితులను గణనీయంగా సడలించడానికి కేంద్రం తిరస్కరించింది. అదే సమయంలో ఆరోగ్య, జిఎస్‌టి నష్టపరిహార బకాయి మొత్తాలను, రాష్ట్రాలకు చెల్లించాల్సిన ఇతర బకాయిలను ఇవ్వడానికి తిరస్కరిస్తోంది. కరోనా కారణంగా సంభవించిన ఆర్థిక పర్యవసానాలను ఎదుర్కొనడానికి రాష్ట్రాలు అత్యవసరంగా సామాజిక భద్రతా చర్యలను చేపట్టాల్సి రావడం, పైగా ఆరోగ్య రంగంపై అదనపు వ్యయాన్ని భరించాల్సిన సమయంలోనే ఇది కూడా చోటు చేసుకుంది. రాజకీయంగా, ప్రతిపక్షాల పాలనలో వున్న రాష్ట్రాల పట్ల కేంద్రం ఘర్షణాపూరిత వైఖరిని అనుసరిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో జగదీప్ ధన్‌కర్ మాదిరిగా గవర్నర్లు కేంద్రం లోని పాలక పార్టీ వ్యక్తులుగా పనిచేస్తున్నారు. గవర్నర్లుగా పనిచేసే ఆర్‌ఎస్‌ఎస్ నేతలకు రాజ్యాంగబద్ధమైన గవర్నర్ల పాత్ర గురించి అస్సలు తెలియదు. కేవలం హిందూత్వ ఎజెండాను అమలు చేయడంపైనే వారి దృష్టంతా వుంటోంది. ఇక కేంద్రపాలిత ప్రాంతాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా వుంటోంది. పుదుచ్చేరికి కిరణ్ బేడి వంటి లెఫ్టినెంట్ గవర్నర్ వున్నపుడు, ఆమె ఒక వైస్రారులా వ్యవహరించారు. అక్కడి ప్రభుత్వంతో నిరంతరం ఘర్షణ పడేవారు. గత అసెంబ్లీ, కొత్త అసెంబ్లీ రెండింట్లో ముగ్గురు ఎంఎల్‌ఎ లను లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేశారు. వారందరూ బిజెపి వారే. పైనుండి పార్టీని ఎలా నిర్మిస్తున్నారనడానికి ఇదే ఉదాహరణ. అధికారాల కేంద్రీకరణ తీవ్ర స్థాయికి చేరిందనడానికి లక్షద్వీప్ చక్కటి ఉదాహరణ. అక్కడ అడ్మినిస్ట్రేటర్‌గా వున్న బిజెపి వ్యక్తి పలు నియమ నిబంధనలను కొత్తగా ప్రకటించారు. వాటిని అమలు చేస్తే...లక్షద్వీప్ సామాజిక, సాంస్కృతిక నిర్మాణం మొత్తంగా నాశనమవుతుంది. మెజారిటీ పాలన దౌర్జన్యానికి అక్కడ వున్న ముస్లిం జనాభా గురికావాల్సి వస్తుంది. సమాఖ్యవాదంపై జరుగుతున్న ఈ దాడి...ఇటువంటి వ్యవస్థకు భిన్నమైన వైవిధ్యం, ప్రజాస్వామ్యం, లౌకికవాదంపై మొత్తంగా జరిగే దాడిలో భాగమే. అందువల్ల దీన్ని వ్యతిరేకించాల్సి వుంది. దీనిపై పోరాడాల్సి వుంది. బిజెపి యేతర పార్టీల పాలనలో వున్న రాష్ట్రాలు ఈ పోరాటంలో అగ్ర భాగాన నిలవాలి. ఇప్పటికే వినాశకర వ్యాక్సిన్ విధానం పట్ల ప్రతిపక్షాల పాలనలోని చాలా రాష్ట్రాలు తమ గళాన్ని వినిపించాయి. రాష్ట్రాలకు ఉచితంగా వ్యాక్సిన్లను అందించాలని, వాటిని సేకరించాల్సిన బాధ్యత కూడా కేంద్రానిదేనని డిమాండ్ చేస్తూ తమ వైఖరిని సమన్వయ పరుచుకున్నాయి. అందరూ ఉమ్మడిగా తీసుకున్న ఈ వైఖరితో మోడీ ప్రభుత్వం తన విధానాన్ని సవరించుకోవాల్సి వచ్చింది. జిఎస్‌టి నష్టపరిహారం విషయంలో కూడా, ప్రతిపక్షాల పాలనలోని రాష్ట్రాలు తమ వైఖరిని సమన్వయం చేసుకోవడానికి కొంత కాలంగా ప్రయత్నించాయి. కానీ, సమాఖ్యవాదం రక్షణ, రాష్ట్రాల హక్కులకు సంబంధించి ప్రతిపక్షాల పాలనలోని రాష్ట్రాల మధ్య మరింత సన్నిహితమైన సమన్వయం వుండాల్సిన అవసరం వుంది. ఇప్పటికీ, బిజెపి యేతర ప్రభుత్వాలు వున్న ఒడిషా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లు అరకొరగానే వ్యవహరిస్తున్నాయి. లేదా దృఢమైన వైఖరి తీసుకోవడానికి నిరాకరిస్తున్నాయి. ఈ మూడు ప్రభుత్వాలను నడుపుతున్న మూడు ప్రాంతీయ పార్టీలు ఒక విషయాన్ని గ్రహించాల్సి వుంది. సమాఖ్యవాదం అంతరించిపోవడం, రాష్ట్రాల హక్కులు దెబ్బతినడం వల్ల భవిష్యత్‌లో ఈ పార్టీల ప్రయోజనాలకే ముప్పు వాటిల్లుతుందని ఆయా పార్టీలు గ్రహించాలి.

ఫెడరలిజం లేదా సమాఖ్యవాదం అవిభాజ్యమైనది. ఢిల్లీని ఒక పెద్ద మున్సిపాలిటీ స్థాయికి కుదిస్తూ చట్టాన్ని సవరించినపుడు... 370వ అధికరణ రద్దుకు మద్దతిచ్చిన ఆప్, అరవింద్ కేజ్రివాల్‌లు...తాము చేసిన తప్పులను గ్రహించి వుండాల్సింది. అలాగే, ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడానికి, రాష్ట్రాల అధికారాలపై దాడి చేయడానికి 356వ అధికరణను దారుణమైన రీతిలో ఉపయోగించిన కాంగ్రెస్ కూడా ఇప్పుడు తమ తప్పులను గ్రహించాల్సి వుంది. ప్రతిపక్షాల పాలన లోని రాష్ట్రాలే కాకుండా, మరింత విస్తృతమైన రీతిలో అన్ని ప్రతిపక్ష పార్టీలు ఒక తాటి పైకి వచ్చి సమాఖ్యవాదం రక్షణకు నడుం బిగించాలి. రాష్ట్రాల హక్కులను కాపాడుకోవడానికి చర్యలు తీసుకోవాలి. కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాలను పునర్నిర్మించాలి. కేంద్ర, రాష్ట్రాల సంబంధాలపై శ్రీనగర్‌లో జరిగిన సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని సమకాలీన పరిస్థితులకు తగినట్లుగా ఆధునీకరించి ఆ మేరకు వ్యవహరించాలి. నిరంకుశవాదానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యం కోసం జరిగే పోరాటంలో అంతర్భాగంగా సమాఖ్య సిద్ధాంతాలు, రాష్ట్రాల హక్కులకై పోరు వుండాలి.

# కరోనా కట్టడిలో చైనా రహస్యం అదే

చైనాలో కరోనా కట్టడికి ఇప్పటివరకు మూడు రకాల వ్యూహాలను అనుసరించారు. వైరస్ బయటపడగానే దానికి చికిత్స ఏమిటో తెలియలేదు గనుక తొలి దశలో ప్రజారోగ్య నిరోధం మరియు అదుపు పద్ధతులను అమలు జరిపారు. రెండవ దశలో వ్యాక్సిన్లను ఉపయోగించారు. ఇప్పుడు మూడవ దశలో నిరోధం మరియు అదుపు పద్ధతులను కూడా పాటిస్తున్నట్లు చైనా సిడిసి అధిపతిగా గతంలో పని చేసిన జెంగ్ గ్వాంగ్ చెప్పారు. కరోనా వైరస్ గురించి చేసిన తప్పుడు ప్రచారాల్లో వెయ్యోవంతు...ఆ వైరస్ నివారణ, అంతానికి చైనా సర్కార్ తీసుకుంటున్న చర్యల గురించి రాసినా ప్రపంచానికి ప్రయోజనం ఉండేది. అక్కడ అనుసరిస్తున్న పద్ధతులను ఎందుకు అమలు చేయరంటూ ఆయా దేశాల జనాలు పాలకుల మీద ఒత్తిడి తెచ్చేందుకు అవకాశం ఉండేది. వరల్డోమీటర్ వెబ్‌సైట్ సమాచారం ప్రకారం ఇది రాసిన సమయానికి ప్రపంచంలో మొత్తం కరోనా కేసులు 17 కోట్ల 56 లక్షల 79 వేల 912. మరణించిన వారు 37 లక్షల 90 వేల 392 మంది. మన దేశానికి సంబంధించి మొత్తం కేసులు రెండు కోట్ల 92 లక్షల 74,823. మరణాలు 3,63,097. కేసుల సంఖ్యలో అమెరికా తరువాత రెండవ స్థానంలో ఉంది, మరణాల్లో అమెరికా, బ్రెజిల్ తరువాత మూడవ స్థానం. మొత్తం 222 దేశాలు, ప్రాంతాలలో చైనా 98వ స్థానంలో ఉంది. అక్కడ నమోదైన కేసులు 91,359. మరణాలు 4636.

తాజాగా ప్రపంచ మీడియాలో వచ్చిన ఒక వార్త మరోసారి చైనా కరోనా కట్టడి గురించి ఆసక్తి రేపింది. దక్షిణ చైనాలోని గ్వాంగ్‌ఝౌ అనే పట్టణం, పరిసరాల జనాభా కోటీ 86 లక్షలు. ఒక మహిళ (75) ఒక హోటల్‌కు వెళ్లినపుడు కరోనా లక్షణాలు కనిపించాయి. దాంతో అప్రమత్తమైన అధికారులు మే నెల 21 నుంచి జూన్ 8వ తేదీ వరకు నగరంలో కోటీ 80 లక్షల మందికి పరీక్షలు నిర్వహించారు. వారిలో 115 మందికి కరోనా లక్షణాలు కనిపించాయి, 106 మందికి నిర్ధారణ అయింది. ఈ కేసులన్నింటిలో భారత్‌లో బయటపడిన డెల్టా రకం కనిపించింది. ఇది వేగంగా వ్యాపించే లక్షణం కలిగినదని చైనా అధికారులు చెప్పారు. ఒక గంట లోపే ఫలితాన్ని వెల్లడించే న్యూక్లియక్ యాసిడ్ టెస్టులు చేశారు. రక్తం, కండరాలు, మూత్రంలో ఏవైనా వైరస్, బ్యాక్టీరియాలు ఉంటే వెంటనే పసిగట్టే ఆధునిక పరిజ్ఞానంతో ఆ పరీక్షను చేస్తారు. ప్రపంచంలో పెద్ద సంఖ్యలో పరీక్షలు నిర్వహించిన పట్టణంగా రికార్డులకెక్కింది. గతంలో చైనా లోనే మరికొన్ని పట్టణాల్లో కూడా ఈ పరీక్షలు పెద్ద సంఖ్యలో నిర్వహించినా సంఖ్యరీత్యా ఇదే అత్యధికం. వాన్‌ఫు బయోటెక్నాలజీ అభివృద్ధి చేసిన విధానం ప్రకారం బ్రిటన్, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాలలో బయటపడిన కరోనా వైరస్ లక్షణాలను ఈ పరీక్ష వెల్లడిస్తుంది. గ్వాంగ్‌ఝౌ పట్టణం, పరిసరాలలో 5,500 బయో, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు, ఈ రంగంలోనే వెయ్యి ఆధునిక పరిజ్ఞాన సంస్థలు ఉన్నాయి. కింగ్‌మెడ్ డయాగ్నస్టిక్స్ గ్రూప్ రోజుకు మూడున్నర లక్షల పరీక్షలు చేయగల సామర్థ్యం కలిగినది ఇక్కడ ఉంది. ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి.

చైనాలో కరోనా కట్టడికి ఇప్పటివరకు మూడు రకాల వ్యూహాలను అనుసరించారు. వైరస్ బయటపడగానే దానికి చికిత్స ఏమిటో తెలియలేదు గనుక తొలి దశలో నిరోధం మరియు అదుపు పద్ధతులను అమలు జరిపారు. రెండవ దశలో వ్యాక్సిన్లను ఉపయోగించారు. ఇప్పుడు మూడవ దశలో నిరోధం మరియు అదుపు పద్ధతులను కూడా పాటిస్తున్నట్లు చైనా సిడిసి అధిపతిగా గతంలో పని చేసిన జెంగ్ గ్వాంగ్ చెప్పారు. ఈ చర్యలతో పాటు వాటిని అమలు జరిపే క్రమంలో చైనీయుల సామాజిక అలవాట్లను, అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొన్నారు. గ్వాంగ్‌ఝౌ నగరంలో కేసులు 115 మాత్రమే బయటపడినప్పటికీ కొన్ని ప్రాంతాలలో లాక్‌డౌన్ ప్రకటించి జన సంచారాన్ని పరిమితం చేశారు. చైనాలో అనేక సంస్థలు వ్యాక్సిన్ల తయారీకి పరిశోధనలు, పరీక్షలు చేస్తున్నాయి. వాటిలో ఇప్పటి వరకు ఏడు రకాలకు చైనా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇప్పటి వరకు 80 కోట్ల మందికి తొలి, రెండవ డోసు వ్యాక్సిన్లు వేసినట్లు చైనా ప్రకటించింది.



గత ఏడాది ఊహాన్ నగరంలో కరోనాను కట్టడి చేయటం అనేక అనుభవాలను ముందుకు తెచ్చింది. తరువాత కాలంలో చెదురుమదురుగా వివిధ నగరాల్లో చాలా పరిమితంగా అయినా కేసులు బయటపడ్డాయి. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలన్నట్లుగా వైరస్ విస్తరించకుండా చూసేందుకు న్యూక్లియక్ యాసిడ్ పరీక్షలు చేసి జల్లెడ పట్టాలని నిర్ణయించారు. దీనికి కూడా ఊహాన్ అనుభవమే తోడ్పడింది. అక్కడ ప్రారంభంలో యాభై వేల పరీక్షలు చేసి సమాచారాన్ని విశ్లేషించారు. తరువాత గతేడాది మే నెల ప్రారంభంలో అక్కడి కోటి మంది జనాభాకు పది రోజుల్లో ఈ పరీక్షలు చేసి దాగున్న వైరస్‌ను వెలికి తీసే యత్నం చేశారు. లక్షణాలు బయటకు కనిపించకుండా వైరస్ ఉన్న మూడు వందల కేసులు వెల్లడయ్యాయి. తరువాత బీజింగ్ లోని కోటి ఇరవై లక్షల మందికి పరీక్షలు చేశారు. 174 కేసులు బయటపడ్డాయి.

చైనాలో ప్రయాణాలు చేసే వారు గణనీయ సంఖ్యలో ఉంటారు. ప్రతివారినీ ప్రతి చోటా పరీక్షించటం సాధ్యం కాదు. అవసరమైన సిబ్బంది లభ్యత కూడా పెద్ద సమస్యే. అందువలన చైనా ప్రయాణ ఆరోగ్య సూచిక (కోడ్) లను రూపొందించాలని ఐ.టి కంపెనీలను కోరారు. ఆమేరకు తయారు చేసి ప్రతి ఒక్కరికీ ఒక సూచికను కేటాయించారు. వారి సెల్‌ఫోన్లలో యాప్ ఏర్పాటు చేశారు. దానిలో మూడు రంగుల సూచికలను పొందుపరిచారు. దానిలో సదరు వ్యక్తి చిరునామా వంటి ప్రాథమిక సమాచారంతో పాటు అనుమతించిన ఆరోగ్య వివరాలు, సందర్శించిన ఆసుపత్రులు, వాడిన మందుల వంటి వాటిని పొందుపరిచారు. అంతే కాదు, వారు పర్యటించిన ప్రాంతాలు, హోటళ్లు, మాల్స్, రైలు, విమానం, బస్, స్వంత వాహనం వంటి వివరాలు కూడా ఉంటాయి. ఎక్కడైనా తనిఖీ సిబ్బంది ఫోన్లలో వారి కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ వివరాలన్నీ కనిపిస్తాయి. ఉదాహరణకు ఆకుపచ్చ సూచిక ఉన్నవారి వివరాలను చూస్తే వారు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్యలు లేవని, కరోనా ప్రాంతాల్లో సంచరించలేదని అర్ధం. పసుపు పచ్చ కోడ్ వస్తే వారు శ్వాస సంబంధ సమస్యలను ఎదుర్కొన్నారని, కరోనా ముప్పు ప్రాంతాలను సందర్శించటం, వైరస్ సోకిన వారితో కలిసినట్లు అర్ధం. ఎరుపు సూచిక ఉంటే ప్రమాదం ఉందని అర్ధం. వారికి లేదా కుటుంబ సభ్యులకు వైరస్ సోకటం, సోకినవారిని కలిసినందున విడిగా ఉంచాల్సిన అవసరం ఉందని అర్ధం. కరోనాను మహమ్మారిగా ప్రభుత్వం ప్రకటించినందున పసుపు, ఎరుపు సూచికలు ఉన్న వారికి ప్రయాణించేందుకు అవసరమైన టిక్కెట్లను తిరస్కరించే, ప్రయాణ అనుమతి నిరాకరించే అధికారం యంత్రాంగానికి ఉంటుంది. ఆకుపచ్చ సూచిక ఉన్నవారు మాత్రమే ప్రయాణించేందుకు వీలుంటుంది. కరోనా నివారణకు వ్యాక్సిన్ రూపొందించే వరకు ఫలానా ఔషధంతో నివారించవచ్చనే హామీ ఎక్కడా లేదు. అనేక రకాల ప్రయోగాలు చేశారు. చైనాలో మన ఆయుర్వేదం మాదిరే స్థానిక వైద్య పద్ధతిలో వాడుతున్న ఔషధాలను కూడా చికిత్సలో ఉపశమనానికి వినియోగించారు. ఆ రంగ నిపుణులను కూడా అల్లోపతి ఆసుపత్రుల్లో నియమించారు. పర్యవేక్షించే ఏర్పాట్లు చేశారు. అయితే ఆ వైద్య పద్ధతి, ఔషధం వైరస్‌ను అంతం చేస్తుందనే భ్రమలు కల్పించలేదు. కనుకనే అక్కడ బాబా రామ్‌దేవ్ వంటి వారు వాటితో సొమ్ము చేసుకోవటం గానీ, ఆనందయ్య పచ్చడి వంటివి రంగం లోకి రావటం గానీ జరగలేదు.

ఇలాంటి జాగ్రత్తలన్నీ తీసుకున్న కారణంగానే చైనాలో వైరస్ అదుపులో ఉంది. అయితే ఇందుకయ్యే ఖర్చు కూడా తక్కువేమీ కాదు. అయినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం అక్కడ ఉంది కనుక దేశ సంపదలను జనం కోసం ఖర్చు చేసేందుకు వెనుకాడలేదు. లాభనష్టాల లెక్కలు వేసుకోలేదు. ముందు ప్రాణాలను రక్షించటమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నారు. కేసులు తక్కువే అయినప్పటికీ చైనాలో ఖర్చు తక్కువేమీ కాలేదు. దానికంటే ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోవటం పెద్ద దెబ్బ అని వెంటనే గ్రహించింది. అందుకే ప్రపంచంలో పెద్ద ఆర్థిక వ్యవస్థలున్న దేశాల్లో ఎక్కడా లేనివిధంగా వైరస్ కనిపించిన నాలుగు నెలల్లోనే దాన్ని అదుపులో ఉంచి ఆర్థిక కార్యకలాపాలన్నింటినీ పునరుద్ధరించింది. అది ఖర్చు కంటే లబ్ధే ఎక్కువ చేకూర్చిందని రుజువైంది. దాన్నుంచి మనం పాఠాలు నేర్చుకుంటామా? మన భుజాలను మనమే చరుచుకుంటామా ?

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం



కోరుట్ల,జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆద్వర్యంలో జూన్ 14, ప్రపంచ రక్తదాతల దినోత్సవం ను పురస్కరించుకుని స్థానిక వాసవీ కళ్యాణ భవనములలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమయ్యింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు లయన్ మంచాల జగన్ మాట్లాడుతూ కరోనా విలయతాండవం చేస్తున్న ప్రస్తుత క్లిష్టమైన పరిస్థితులలో జగిత్యాల జిల్లా కేంద్రం లోని రక్తనిధి కేంద్రం లో రక్త నిలువలు లేకపోవడం తో ప్రసూతి నిమిత్తం గర్భిణీ స్త్రీలు, ప్రమాదాల బారిన పడినవారికి సరియైన స్థలంలో, సరియైన సమయంలో రక్తం దొరకక మృత్యువాతకు గురవుతున్నారని అందుకే ఈ రక్తదాన శిబిరం నిర్వహించామనీ, రక్తదానం మానవత్వం పరిమలించిన స్వచ్ఛంద రక్తదాతల ద్వారానే దొరుకుతుందనీ ప్రపంచంలో ఇంతగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ రక్తం ఏ శాస్త్రవేత్తా తయారు చేయలేదనీ అన్నారు. కాగా ఈ మెగా రక్తదాన శిబిరం లో కోరుట్ల పట్టణం మరియు పరిసర గ్రామాలకు చెందిన 65 మంది రక్తదాతలు పాల్గొనగా 42 మంది స్వచ్ఛంద రక్తదాతలు రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసిన రక్తదాతలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల పక్షాన రక్తదాన ప్రశంసా పత్రాలను అందించారు. సన్మాన గ్రహీతలు కట్కం గణేష్, వాసాల గణేష్, జాల వినోద్, సనావుద్దిన్,పుప్పాల నాగరాజు,రుద్ర విష్నేష్, సాడిగ మహేష్, అతీక్, ఆమెర్, పంచిరి విజయ్ కుమార్, జిల్ల మణిరాజ్,ఫసియొద్దిన్,ఆనంద్, శేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు లయన్ మంచాల జగన్, రీజియన్ చైర్మన్ లయన్ అల్లాడి ప్రవీణ్,కార్యదర్శి లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి, కోశాధికారి లయన్ గుంటుక మహేష్, వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ గంద్ర దిలీప్ రావు, జిల్లా నాయకులు లయన్ గుంటుక చంద్ర ప్రకాష్, లయన్ ఆడెపు మధు, లయన్ చాప కిషోర్, లయన్ దండంరాజ్ స్వరాజ్, చలిగంటి వినోద్ కుమార్, పాల్గొన్నారు.



## మరణించిన కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించిన జడ్పీ చైర్మన్ కమల్ రాజు

మధిర జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ మధిర కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందిమధిర లో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుమధిర పట్టణం లో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ నాయకులు పల్లపోతు ప్రసాద్ గారి తండ్రి గారు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం ఆవుల రామకృష్ణ గారి తల్లి గారు ఇటీవల మరణించడం తో వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం సైదా గారి తండ్రి గారు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించినారు. అకాల మరణం పొందిన కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు మనోధైర్యాన్ని కల్పించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు. వారి వెంట టిఆర్ఎస్ నాయకులు కనుమూరు వెంకటేశ్వర్లు, అరిగె శ్రీనివాసరావు, వై వి అప్పారావు, ఇక్బాల్, జేవీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సేవా సమితి మధిర వారి ఆధ్వర్యంలో కరొనా పేషెంట్లకు భోజనం పంపిణీ



మధిర జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: దాత మధిర lic cheaf advisor ప్రతిపాటి కృష్ణారావు హైమా దంపతులు గార్లు కమ్మ సేవా సమితి నేతలు గడ్డం శ్రీనివాసరావు, మల్లాది వాసు, చెరుకూరు నాగార్జున ఆధ్వర్యంలో సేవా సమితి వాలెంటీర్లు మధిర లో వున్న రోగులకు, అలాగే పలు గ్రామాల్లో గల కరొన భాధితులకు , పలు గ్రామాల్లో 150 మందికి భోజనం పంపిణీ చేసారు.ఈ కార్యక్రంము లో సేవా సమితి నాయకులు మెడ వెంకటేశ్వరావు, చలసాని సుబ్బారావు, నరమనేని అనీల్, వాసిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ యూనియన్ 7వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మధిర, జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: డిపో ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసు వద్ద ఎంప్లాయిస్ యూనియన్ 7వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు శ్రీ తిమ్మినేని రామారావు గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఆవిష్కరణ చేసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడినారు. అనంతరం కేక్ కట్ చేసి కార్మికులందరికీ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో మధిర డిపో ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు నాగుల్ మీరా , సెక్రెటరీ ప్రదీప్ కుమార్, రీజియన్ నాయకులు రామచంద్రరావు వెంకటేశ్వర్లు, శ్యాం బాబు, గాంధీ, %జీ జూ ఘశీ% , పుచ్చ రమేష్, %వీ% గోపాల్ రావు,%+% కోటేష్,%ఖ్రా ఘశీ%, సరస్వతి, నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకులు మొండితోక సుధాకర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ పొంగులేటి



మధిర జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీ మధిరఇటీవలే స్వర్గస్తులయిన , స్వాతంత్ర్య సమర యోధులు, శ్రీ మొండితోక ప్రేమనందంవిశ్రాంత ప్రధానోపాధ్యాయులు గారి చిత్రపటం కు లడక బజార్ లో %ు=ా% నాయకులు మొండితోక సుధాకర్ రావు గారి ఇంటి వద్ద మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనన్ననివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులు కు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో పుతుంబాక కృష్ణప్రసాద్, చెరుకూరి నాగార్జున, మోహన్ రెడ్డి, టీచర్ బ్రహ్మ రెడ్డి, వింజమురి ప్రేమనందం గారు, మధిర టౌన్ %ుతీం% అధ్యక్షులు దేవిశెట్టి రంగా, లక్ష్మ రెడ్డి, యన్నం కోటేశ్వరరావు, మర్లపాడు సొసైటీ అధ్యక్షులు కటికల సీతారామిరెడ్డి, యూత్ నాయకులుసాయి ప్రణీత్,కోట రాంబాబు, యరగర్ల సత్యనారాయణ,అక్కినపల్లి నాగేశ్వరరావు, తదిదరులు పాల్గొన్నారు.

## పార్టీ మారే సమాలోచనాలు ఉంటే త్వరలో ప్రకటిస్తా:ఎల్. రమణ

**రాజకీయ భవిష్యత్తుకు పునాధి ఇచ్చింది టీడీపీయే - టి.టీడీపీ చీఫ్**



జగిత్యాల, జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రమణ సోమవారం రోజున ఆయన నివాసంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతు పార్టీ మారే అవకాశం ఉందని సోషల్ మీడియా మరియు వివిధ పత్రికలు టీవీలలో ప్రచురితం అవుతున్న సంగతి తెలిసిందే పార్టీ మారే ఆలోచనలు ఉంటె టీడీపీ నాయకులతో చర్చించి త్వరలో ప్రకటిస్తానని ఎల్. రమణ అన్నారు. 1994 లో రాజకీయ ఆరంగేట్రం ఇచ్చింది స్వర్గీయ నందమూరి తారకరామారావు అని భవిష్యత్తును ఇచ్చి ఆదుకుంది నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఎమ్మెల్యే మంత్రి ఎంపీగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నో అవకాశాలు కల్పించిన టీడీపీ పార్టీ అని ఆర్థికంగా వ్యాపార పరంగా కుటుంబాన్ని ఆదుకున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. టీడీపీ పదిసార్లు బీఫామ్ ఇచ్చి ఎన్నికల్లో పోటీకి అవకాశం ఇచ్చిన పార్టీ టీడీపీ అని తెలిపారు. అనంతరం విలేఖరులు అడిగిన ప్రశ్నలకు రమణ సమాధానాలు ఇస్తూ మారుతున్న రాష్ట్ర రాజకీయ సమీకరణాలు పరిస్థితులు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రభుత్వలను పార్టీలను దృష్టిలో పెట్టుకొని అన్ని విస్తృతంగా చర్చించిన తరువాతనే పార్టీ మరే భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని ముందుకు వస్తానని ఎల్.రమణ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ మంత్రి పదవుల కోసం ఆశపడి పోయే రకం ఎల్. రమణ వ్యక్తిత్వం కాదని స్పష్టం చేశారు. బీజేపీ లేదా తెరాస ఏ పార్టీలో చేరుతారనేది కోస మెరుపు అయింది. ఈ కార్యక్రమంలో మంకాలి రాజన్న దయాల మాల్లారెడ్డి ఏలేటి సురేందర్ రెడ్డి చక్రపాణి నిరంజన్ కోరుకంటి రాము రమేష్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ లక్ష 7 వేల ఉద్యోగాలు భర్తీ ఏమైంది?:ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల, జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక లక్ష 7 వేల ఉద్యోగాలు కాలి ఉంటే భర్తీ చేస్తానని మొదట్లో హామీ ఇచ్చి మోసం చేశారని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేస్తే నీళ్లు నిధులు నియామకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బిశ్వ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం ఒక లక్ష 97 వేల ఉద్యోగాలు కాలి ఉన్నాయని భర్తీ చేయవలన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని బిశ్వ కమిటీ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టి నిరుద్యోగ యువతను కేసీఆర్ పచ్చి మోసం చేశారని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారని తెలిపారు. ఉద్యోగుల ఫిట్మెంట్ ను దృష్టిలో పెట్టుకుని పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా జీత భత్యాన్ని ప్రకటించాల్సిందిపోయి మోసం చేశారని ఆరోపించారు. మంత్రి మాల్లారెడ్డి సమైక్యాంధ్ర నినాదాంతో ముందుకు పోతే దగ్గరికి తీసి మంత్రి పదవి కట్టబెట్టి భూముల ఆక్రమణ చెరువు భూమినీ కబ్జా చేసి కాలేజీ కడితే కేసీఆర్ మందలించే పాపాన పోలేదని మండిపడ్డారు. మంత్రి అజయ్ అక్రమంగా కట్టిన మెడికల్ కాలేజీని పర్మినెంట్ చేయడంలో సీఎం కేసీఆర్ చురుకైన పాత్ర పోషించి మంత్రులను పెంచి పోసిస్తుంన్నారని ప్రభుత్వంపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం బండ శంకర్ గాజుల రాజేందర్ కల్లేపల్లి దుర్గయ్య గుంటి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను పరిష్కారానికి దశలవారీ పోరాటం సిపిఎం బోనకల్



మధిర బోనకల్లు, జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి:రైతాంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగ సమస్యల పరిష్కారానికై దశల వారీ పోరాటాలు నిర్వహించనున్నట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వర రావు రైతు సంఘం నాయకులు ,సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తెలియజేశారు దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు బోనకల్ మండలం తాసిల్దార్ కార్యాలయం లోని ఆర్ఐ జి.లక్ష్మణ రావు గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ నల్ల చట్టాలను రద్దు చేయాలని అదేవిధంగా శాస్త్రీయత ఆధారంగా ధరలు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు సైతం రుణాలు ఇవ్వాలని, లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని ,రైతులకు బ్యాంకు లో కొత్త రుణాలు ఇవ్వాలని, పట్టాదారు పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలోరైతు సంఘము నాయకులు, కొమ్ముశ్రీ ను,తెల్లాకుల శ్రీనివాసరావు, కొంగర గోపీ గారు,ముక్కపాటి అప్పారావు %ఎజూఖ%చెన్న లక్షద్రి,బండి పుల్లయ్య,%ంన%. నాగులమీర, ఎసిపోగు బాబు,బొప్పాల రమేష్ ,బుక్యా జాలు,%ంన%. నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ నుంచి దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా ఉపాధి కల్పనా అధికారి శేక్ అబ్దుల్ సుభాన్**



వికారాబాద్ జూన్ 14 ప్రజాపాలన బ్యూరో : జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల ప్రకారము వికారాబాద్ జిల్లా లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో సపోర్టివ్ సర్వీసులను అందించడానికి ఎంప్యానలింగ్ కోరకు రిజిస్టరయిన, అర్హులైన ఔట్సోర్సింగ్ ఏజెన్సీల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి శేక్ అబ్దుల్ సుభాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టెండర్ ఫారాలను తేదీ:15-06-2021 నుంచి తేదీ:21-06-2021 వరకు ఆఫీస్ జిల్లా ఉపాధి కల్పనా కేంద్రము గవర్నమెంట్ ఐటిఐ కళాశాల, సుభాష్ నగర్ వికారాబాద్ పని వేళలలో పొందవచ్చును. తేదీ:22-06-2021 వరకు నింపిన టెండరు ఫారములని మధ్యాహ్నము 12:00 గంటల వరకు దాఖలు చేయవచ్చును.అదేరోజు తేదీ:22-06-2021 మధ్యాహ్నము 3:00 గం.లకు సీల్డు టెండర్లు తెరవబడును.ఇతర వివరమలకు కార్యాలయ వేళలలో సంప్రదించగలరు.

## జిల్లా అదనపు కలెక్టర్ కు నూతన కియా కారు

**జిల్లా కలెక్టర్ పౌసుమి బసు**



వికారాబాద్ జూన్ 14 ప్రజాపాలన బ్యూరో : జిల్లాలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలలో భాగంగా నూరు శాంతం అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో పనులలో సౌలభ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) కు కేటాయించిన కొత్త కియా వాహనమునకు కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పౌసుమి బసు, వికారాబాద్ శాసనసభ్యులు మెతుకు ఆనంద్ లు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్యకు వాహనమును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పౌసుమి బసు, శాసనసభ్యులు మెతుకు ఆనంద్, అదనపు కలెక్టర్లు మోతిలాల్, చంద్రయ్య, మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, వైస్ చైర్మన్ శంషాద్బేగం పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనిముట్లు పంపిణీ

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్**




వికారాబాద్ జూన్ 14 ప్రజాపాలన బ్యూరో : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 34 వార్డులకు నూతన పారిశుద్ధ్య పనిముట్లను పంపిణీ చేశామని వికారాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి వార్డును శుభ్రంగా ఉంచి.. స్వచ్ఛ వికారాబాద్ గా పట్టణ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. పారిశుద్ధ్య పనులు చేయడానికి ఉపయోగపడే తోపుడు బండ్లు, గంపలు, పారలు, గొడ్డలి, కొడవళ్ళు, గడ్డపార తదితర పారిశుద్ధ్య పనిముట్లను అందచేశారు. ఈ పనిముట్ల బాధ్యత మున్సిపల్ జవాన్లు తీసుకొని, వార్డులలో పనిచేసే కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చయ్య, కౌన్సిలర్లు పావని చంద్రశేఖర్ రెడ్డి, గాయత్రి లక్ష్మణ్, గోపాల్, చందర్ నాయక్, రామస్వామి, రాములు, సుధాకర్ రెడ్డి, దేవి రెడ్యా నాయక్, శ్రీదేవి, అనంత లక్ష్మీ విజయేందర్, మురళీ, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినే శ్రీరామరక్ష :ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల, జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వెల్లుతుందని ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ పేర్కొన్నారు. నిత్యం ప్రజలతో మమేకం అవుతున్న వారిని సూపర్ స్ప్రేడర్ గా గుర్తించి విడతల వారీగా వ్యాక్సిన్ ఇస్తోందని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక సంఘంలో గ్రామీణ వైద్యులు ఆర్ఎంపి పిఎంపిలను సూపర్ స్ప్రేడర్ గా గుర్తిస్తూ వ్యాక్సినేషన్ ఇస్తుండగా ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ ప్రారంభించారు. ప్రథమ చికిత్సలో వైద్యుల పాత్ర కీలకమని ఈ సమయంలో వారిని గుర్తిస్తూ వ్యాక్సినేషన్ ఇవ్వడంపై ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని డయాగ్నొస్టిక్ సెంటర్ తో పాటు ప్రభుత్వ వైద్యశాలలో అధునాతన వైద్యం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీదర్ జగిత్యాల నియోజకవర్గ మేడిపల్లి మండల్ ఆర్ఎంపీ పిఎంపి సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

బెల్లంపల్లి జూన్ 14 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు మండలం బోయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన స్మశానవాటిక మరియు డంపింగ్ యార్డులను, మరియు 4 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.సోమవారం నాడు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం పట్టణాల్లోనూ గ్రామాల్లోనూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందాయని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని ముందు ముందు చేసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ దుర్గం చిన్నయ్య, ఎంపీపీ ప్రణయ్, జడ్పీటీసీ సాలిగామ బాణయ్య, స్థానిక సర్పంచ్ సునీత-రాజ్ కుమార్, బుగ్గ దేవాలయం చైర్మన్ మాసాడి శ్రీదేవి-శ్రీరాములు, ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, తెరాస నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## ఈపాస్ లేని వాహనాలను అనుమతించం:రూరల్ ఎస్ఐ రమేష్ కుమార్



మధిరజూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: రూరల్ లాక్ నిబంధన ప్రకారం ఆంధ్రా నుంచి వచ్చే వాహనాలకు ఈపాస్ లేకుంటే తెలంగాణ లోకి అనుమతి లేదని రూరల్ ఎస్ఐ రమేష్ కుమార్ పేర్కొన్నారు సోమవారం మధిర మండలం లోని మాటూర్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఆంధ్ర సరిహద్దు చెక్ పోస్ట్ మాన్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిరలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల మధిరకు లాక్ డౌన్ లో సడలింపు దక్కలేదని ఆయన తెలిపారు. ప్రజలందరూ లాక్ డౌన్ నిబంధనలను పాటించాలన్నారు. ఖమ్మం సిపి విష్ణు వారియర్ ఆదేశాల మేరకు వైరా ఏసిపి సత్యనారాయణ ఆధ్వర్యంలో మధిర సిఐ మురళి పర్యవేక్షణలో మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో లాక్ డౌన్ ను పగడ్బందీగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కరోనా రక్షణ చర్యల్లో భాగంగా, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.

## జర్నలిస్టు రామకృష్ణ కుటుంబానికి పొంగులేటి ఆర్థిక సహాయం



మధిర,జూన్ 14, ప్రజాపాలన ప్రతినిధి: నమస్తేతెలంగాణ రూరల్ విలేఖరి రామకృష్ణ కు ఇటీవల పితృవియోగం జరిగింది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విలేఖరి రామకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని మధిర ప్రెస్ క్లబ్ ద్వారా ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్ని కోరడం జరిగింది. దీనికి స్పందించిన పొంగులేటి ఈరోజు రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్లపాడు సొసైటీ అధ్యక్షులు కటికల సీతారామరెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, రాము, ఎంపిటిసి పాల్గొన్నారు.

## కామ్రేడ్ షర్మిష్టా చౌదరి కి సంతాపం తెలిపిన సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్



బెల్లంపల్లి జూన్ 14 ప్రజాపాలన ప్రతినిధి:ఆదివారం నాడు మృతిచెందిన అఖిల భారత విప్లవ మహిళ సంస్థ(ఏఐఆర్ డబ్లు ఓ) ప్రధాన కార్యదర్శి, సిపిఐ (ఎంఎల్ )రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ షర్మిష్టా చౌదరి కి ఘనంగా నివాళులు అర్పించి సంతాపం తెలియజేసిన బెల్లంపల్లి రెడ్ స్టార్ట్ పార్టీ నాయకులు. సోమవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో మాట్లాడుతూ,నిన్న మూడున్నర గంటల ప్రాంతంలో. అనారోగ్యంతో చనిపోయిన భారతదేశ విప్లవోద్యమంలో అసమాన ప్రతిభాపాటవాలు ఉన్న కొద్దిమంది మహిళా నాయకురాల్లలో కామ్రేడ్ శర్మిష్ఠ ఒకరని, ఆమె మృతి దేశ, రాష్ట్ర, వ్యాపితంగా దిగ్భ్రాంతి కి గురి చేసిందని కామ్రేడ్ శర్మిష్ఠ చౌదరి మరణం అఖిల భారత విప్లవ మహిళా సంస్థ కి, సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ పార్టీకి మాత్రమే కాకుండా, మొత్తం మహిళా లోకానికి నష్టమని వారన్నారు. వారి జీవిత భాగస్వామి కామ్రేడ్ అలీక్ చక్రవర్తికి, వారి కుటుంబ సభ్యులకు, మిత్రులకు వారి సానుభూతిని తెలియజేశారూ. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర కమిటీ సభ్యులు గోగర్ల శంకర్, కలవల ప్రకాశ్, టీ ప్రవీణ్, జీ, పోశం,ఏ ఐ ఆర్ డబ్ల్యు ఓ, అధ్యక్ష కార్యదర్శులు దూడ లక్ష్మి, సోనీ , ఆగిమాల అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం హాట్ స్పాట్ గా శివసాగర్ చెరువు:వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జూన్ 14 ప్రజాపాలన బ్యూరో :మున్సిపాలిటీకి రాబడి ప్రణాలికను రూపొందిస్తామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శివసాగర్ (శివారెడ్డిపేట్) లో కొత్త హంగులతో లిపార్క్లి మిని ట్యాంక్ బండ్ నిర్మాణ ప్రణాళిక కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో వికారాబాద్ శివసాగర్ చెరువును టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దడానికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. పార్క్ నిర్మాణంలో వాటర్ ఫౌంటైన్, టాయ్ ట్రైన్, ఆంపి థియేటర్ మొదలయినవి నిర్మాణంలో భాగం చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో మునిసిపాలిటీకి ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందించాలన్నారు.పట్టణ ప్రజలకు, పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నిర్ణయించిన గడువు లోపు పనులు పూర్తిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పౌసుమి బసు, అదనపు కలెక్టర్ చంద్రయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాద్ భేగం, మున్సిపల్ కమిషనర్ బుచ్చయ్య, టియుఎఫ్ఐడిసి ఎస్ఈ రమణ మూర్తి, పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రభాకర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మిత్రుని కుమార్తె వివాహానికి చేయూత



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన మిత్రుడు మహమ్మద్ మూర్తుజ కుటుంబానికి 89-90,బ్యాచ్ 10వ తరగతి మిత్రులు ఎఇ ఆత్మకూర్ మచ్చే%శీ%దర్ చేతుల మీదుగా రూ 25,000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకూర వెంకటేష్,బత్తిని శెట్టయ్య గౌడ్,జిల్లా చంద్రశేఖర్,పోకల రమేష్, పబ్బు వెంకటేష్,జూకంటి కనకయ్య,బొద్దుపల్లి వెంకటేష్,జువ్వగోని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలించిన ఎంపిడివో:మండల అధివృద్ధి అధికారి రాజా శ్రీనివాస్



మల్లాపూర్, జూన్ 14 (ప్రజాపాలన ప్రతినిధి ): మల్లాపూర్ మండలంలోని పలుగ్రామలల్లో గ్రామాభివృద్ధి లో భాగంగా జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను సోమవారం మండల అధివృద్ధి అధికారి రాజా శ్రీనివాస్ తనిఖీ చేశారు. చిట్టాపూర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం పనులను, కుస్థాపూర్, సిరిపూర్ గ్రామలలో రోడ్డు ప్రక్కన కందకల పనులను పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనులను పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. కూలీలు కరోనా జాగ్రత్తలు పాటిస్తూ పనిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సాయికుమార్, భూక్య గోవింద నాయక్, సరికెల లక్ష్మి మహిపాల్, ఎంపిటిసిలు, ఎంపీవో సతీష్, జగదీశ్వర్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో కొత్త రేషన్ కార్డుల మంజూరు చేయాలని తహశీల్దార్ కు వినతి

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : బీజేపీ రాష్ట్ర నాయకులు యం రవి కుమార్ యాదవ్ శేరిలింగంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నివాసితులకు 2014 సంవత్సరం నుంచి కొత్త రేషన్ కార్డుల మంజూరు లేదని, రేషన్ కార్డులు ఇవ్వడానికి కొత్త దరఖాస్తులను అధికారులు స్వీకరించడం లేదని, 2014 నుండి వారి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించడం జరిగిందన్నారు. ఈ తెరాస ప్రభుత్వం 15 రోజులలోగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తామని చెప్పి మీ సేవ కేంద్రాలలో అప్లై చేసుకోమని చెప్పారు. అప్లై చేద్దామని వెల్లినవారికి సివిల్ సప్లై వెబ్ సైట్ ను ప్రభుత్వం నిలుపుదల చేసిందని మీ సేవ నిర్వాహకులు తెలియజేయడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక కొత్త రేషన్ కార్డులకు అప్లికేషన్లను తీసుకోని అల్లాగే పాత వాటిని కూడా త్వరితగతిన మంజూరు చేయాలనీ వినతిపత్రాన్ని తహశీల్దార్ కు ఇవ్వడానికి మండల తహశీల్దార్ కార్యాలయానికి వెల్లడం జరిగింది. తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహశీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాదాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, కొండాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రఘునాథ్ యాదవ్, చందానగర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సింధురెడ్డి, రఘు, మాధానాచారి, బాల కుమార్, వినోద్ యాదవ్, గణేష్, నాగరాజు, రమేష్, శ్రీశైలం, ప్రకాష్, శంకర్ యాదవ్ మరియు స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం నేత ఇనుకొండ నర్సింహ్మారెడ్డికి ఎంపీఆర్ నివాళి



మేడిపల్లి, జూన్14 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రముఖ రచయిత, రెడ్డి సంఘం నేత ఇనుకొండ నర్సింహ్మారెడ్డి అకాల మృతి పట్ల మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ నేత పరమేశ్వర్ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ఉపేందర్ రెడ్డి ,సందీప్, భాస్కర్ సంతాపం తెలిపారు. సోమవారం రామంతాపూర్లో నర్సింహ్మారెడ్డి పార్థీవదేహానికి ఎంపీఆర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో సోమవారం రెండు లక్షల ఐదు వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కలు వరకాల రామచంద్రు,గంజి నారాయణ,శీలోజి అంజనేయులు,చేగుర్తి బీరయ్యలకు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కలుకురీ రాములు అందజేశారు.సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, అలాగే ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధి జరుగుతుందని గ్రామంలో ఉన్న సమస్యలను తీరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షులు పిట్టల కుమార్,మత్స్య శాఖ చైర్మన్ వెంకటేశం,వార్డు సభ్యులు గుర్రాల రాములు,పరకాల కవిత,వేముల విజయలక్ష్మి, కల్కుర్తి ముత్యాలు,కడవేరు సరోజ,గన్నెబోయిన కవిత, బూడిద బిక్షమయ్య,పరకాల వెంకటేశం,కడవేరు యాదగిరి,యువజన సంఘం ఉపాధ్యక్షులు మల్లం నరేష్,కన్వీనర్ నాగలి యాదగిరి, గుండు పరుశరాములు పాల్గొన్నారు.

## మండలంలో 20 మందికి కరోనా పాజిటివ్ కేసులు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం 349 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 20 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హెూమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు.

## వైకుంఠ దామ అభివృద్ధి పనులను పరివేక్షించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, జూన్14 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మేడిపల్లిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠ దామ అభివృద్ధి పనులను కమిషనర్ శ్రీనివాస్ మరియు మున్సిపల్ అధికారులతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా రూ 2 కోట్ల నిధులు మంజూరు చేయుంచుకొని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైకుంఠ దామ పనులను నిరంతరం పరివేక్షించాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి మున్సిపల్ డిఈ శ్రీనివాస్ కు సూచించారు. ప్రత్యేకంగా వర్క్ ఇన్స్పెక్టర్ ని పరివేక్షించడానికి నియమించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ వినీల్ మరియు కాంట్రాక్టర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి నోట్‌బుక్

# 4వ భాగం పంచాయితీలు, మున్సిపాలిటీలు



### న్యాయవ్యవస్థ యొక్క జవాబుదారితనం

చురుకైన న్యాయ వ్యవస్థ వెనుక ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలు చేయాల్సిన పనిని న్యాయ వ్యవస్థ చేయడం సరైనది కాదు. చెక్స్ & బ్యాలెన్సెస్ అనే పద్ధతిలోకి న్యాయవ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్ లాగా ఇండియన్ జ్యూడిషియల్ సర్వీస్, ఇండియన్ లా సర్వీస్, ఇండియన్ కాన్సిట్యూషనల్ సర్వీస్ లాంటి వాటి ద్వారా న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియ కొనసాగడం అవసరం. ఉరిశిక్ష రద్దుపై గవర్నర్‌కు, రాష్ట్రపతికి అధికారుల రద్దుపై అనగా న్యాయప్రక్రియపై తుది అధికారం గవర్నర్, రాష్ట్రపతి , రాష్ట్ర కేంద్ర మంత్రివర్గాలదే. అలాగే న్యాయస్థానాల విప్లవం సమీక్షించి తుది నిర్ణయం తీసుకుని అమలు జరిపే అధికారం తిరిగి పార్లమెంటుకు , చట్టసభలకు ఉన్నప్పుడే ప్రజలకు జవాబుదారీ తనం ఉంటుంది. ప్రస్తుతం దైవం మంత్రాదీనం, మంత్రం బ్రాహ్మణాదీనం, బ్రాహ్మణ మమదేవత అన్నట్టుగా అడ్వకేట్లు, న్యాయమూర్తులు చెప్పిందే రాజ్యాంగం అన్నట్టుగా చలామణిలో ఉన్న నేటి న్యాయవ్యవస్థలో సమ్మూలమైన మార్పులు రావల్సిన ఆవశ్యకత ఉంది. అందుకు రాజ్యాంగ నిర్మాతల పరిషత్ ప్రతినిధుల వలె ప్రజాప్రతినిధులు కర్తవ్యాలకు బాధ్యత వహించడం అనేది ఉంటుంది.

### పార్లమెంట్ కన్నా ఉన్నతమైనవిగా హైకోర్టు, సుప్రీంకోర్టులు పరిణామం చెందుతున్న తీరు.

ఒక రాష్ట్ర హైకోర్టు ఇచ్చే తీర్పు ఆ రాష్ట్రానికి సంబంధించిన కేసుదై ఉంటుంది. ఒక రాష్ట్రం కోసం ఇచ్చిన ఒక కేసు ఆ రాష్ట్రంలో ఇతర కేసుల్లో కూడా ఉపయోగపడకపోవచ్చు. అలాంటి తీర్పును దేశానికి, ఇతర రాష్ట్రాలకి వర్తింపజేయడం జరుగుతుంది. ఒక రాష్ట్రంలో వచ్చిన హైకోర్టు తీర్పును ఇతర రాష్ట్రాలకు వర్తింపజేయడం వల్ల, మార్గదర్శకంగా తీసుకోవడం వల్ల ఆ తీర్పు పార్లమెంట్‌కన్నా, సుప్రీంగా, సుప్రీంకోర్టు తీర్పులా ప్రభావం వేస్తున్నది. ఆ తీర్పును ఇతర రాష్ట్రాల హైకోర్టులు చర్చించి ఆమోదించినప్పుడే దేశమంతటా వర్తింపజేయవచ్చు. శాసనసభలు రాష్ట్రంలో చేసే చట్టాలు, ఇతర రాష్ట్రాలకు, దేశానికి వర్తించనపుడు ఒక హైకోర్టు ఇచ్చే తీర్పు, వ్యాఖ్యానం ఇతర హైకోర్టులకు, సుప్రీంకోర్టుకు, దేశానికి వర్తించడం, మార్గదర్శకంగా స్వీకరించలేము అనే పద్ధతి ద్వారా ఆ హైకోర్టు చట్టసభలకన్నా, పార్లమెంట్‌కన్నా ఉన్నతమైనదిగా అన్ని రాష్ట్రాలకు, అన్ని హైకోర్టులకు వర్తించేవిధంగా వ్యాఖ్యానం తీర్పు ఇచ్చినట్టు అవుతున్నది. ఇది సరైనది కాదు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి భిన్నమైనది. ఒక్కో కోర్టు ఒక్కొక్క రకమైన తీర్పులను ఇస్తుంటది. జిల్లా కోర్టు ఒక రకంగా, హైకోర్టు ఒక రకంగా, హైకోర్టు జడ్జి ఒక రకంగా, సుప్రీంకోర్టు ఒకరకంగా, సుప్రీకోర్టు ధర్మాసనం ఒక రకంగా తీర్పులు ఇవ్వడం గమనించవచ్చు. కేంద్ర చేసే కొన్ని చట్టాలు అనేక రాష్ట్రాల ఆమోదంతో రాజ్యాంగంలో చేరుతున్నవి. అలాంటివి ఒకే ఒక తీర్పుతో హైకోర్టు తీర్పు, వ్యాఖ్యానం, అభిప్రాయాలు అన్ని రాష్ట్రాలకు, దేశానికి వర్తించేట్టు స్వీకరించడం పేర్కొనడం అనేవి ఫెడరల్ స్వభావానికి ప్రజాస్వామ్య ప్రాతినిధ్య భాగస్వామ్య స్వభావానికి భిన్నమైన పరిణామాలు.

అలాగే హైకోర్టు, సుప్రీంకోర్టు అనే పదాలు కూడా. జిల్లా కోర్టు అనే పదం వలెనే స్టేట్ కోర్టు, సెంట్రల్ కోర్టు, అనే పదాలతో వ్యవహరించడం అవసరం. సూప్రీంకోర్టును ఇండియన్ యూనియన్ కోర్టు అని కూడా పిలవవచ్చు. హైకోర్టు న్యాయమూర్తులు రాష్ట్రాలకు బదిలీ కావడం అనే ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ఐక్యత ఇతర రాష్ట్రాల పరిపాలనా వ్యవస్థలో చట్టసభలలో లేదు.

### ప్రతి నియోజకవర్గానికి... చిన్న దేశాలకున్న అన్ని అవకాశాలు

ఎంత చిన్న విగ్రహమైనా కన్ను, ముక్కు, చెవి, శరీరం, కాళ్ళు, చేతులు అన్నీ వాటి నిష్పత్తిలో చెక్కబడతాయి. అలా ఎంత చిన్న విగ్రహమైనా సమగ్రంగా కనపడుతుంది. అలాగే ఎంత చిన్న దేశమైనా అన్ని అంగాలు స్వయం సంపూర్ణంగా ఉంటాయి. ప్రాదేశిక నియోజకవర్గాన్ని అలా ఒక చిన్న దేశంవలె ప్రతి అంశంలో స్వయం సంపూర్ణంగా, సమగ్రంగా సమాన అవకాశాలు, సమాన అభివృద్ధి, సంక్షేమం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమాన అవకాశాలు అందుకునే ఏర్పాట్లు, రక్షణలు చిన్న దేశాల్లో వలె పెద్ద దేశంగా కలిసి ఉన్నప్పుడు ఉంటే సోవియట్ యూనియన్ 13 దేశాలుగా విడిపోయినట్లుగా, మధ్య ఆసియా అనేక చిన్న దేశాలుగా విడిపోయినట్లుగా విడిపోయే అవసరం ఏర్పడదు. అందువల్ల నియోజకవర్గాల వారీగా, ప్రాంతాలవారీగా, సామాజిక వర్గాల వారీగా, ప్రతిదీ, ప్రతిదాంట్లో భాగస్వామ్యం అందిపుచ్చుకునే విధంగా ఉన్నప్పుడు అన్ని ప్రాంతాలు, అన్ని నియోజకవర్గాలు సమానంగా ఎదుగుతాయి.

## భారత రాజ్యాంగం ఆర్టికల్ 243
### 4వ భాగం పంచాయితీలు, మున్సిపాలిటీలు

**పరిచయం**

ప్రాంతీయ స్వపరిపాలనా సంస్థలను బలోపేతం వలన నిజమైన ప్రజాస్వామ్యాన్ని పొందగలమని మహాత్మాగాంధీ భావించారు. ఆదేశ సూత్రాలలోని 40వ ప్రకరణలో ఈ ఆదేశం నిక్షిప్తమై ఉంది. రాజ్యాంగం అమలులోనికి వచ్చిన నాటి నుండి కేంద్ర ప్రభుత్వం గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుబడింది. దీనికోసం అనేక చర్యలు తీసుకున్నారు. వివిధ కమిటీలను వేసారు. చివరికి సింఘ్వి కమిటీ సిఫార్సులను భారత ప్రభుత్వం ఆమోదించింది. ఈ సిఫార్సుల ప్రకారం ప్రాంతీయ ప్రభుత్వాలకు రాజ్యాంగ హోదా ఇవ్వాలి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ రెండు చారిత్రాత్మకమైన రాజ్యాంగ సవరణలను ఆమోదించాలి. ఆ సవరణలు – 1) 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992. 2) 74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992. ఈ రెండు సవరణ చట్టాలను రాష్ట్ర శాసనసభలు కూడా ఆమోదించాయి. 24-4-1993 నాడు 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1-6-1993 నాడు 74వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోనికి వచ్చాయి. ఈ సవరణ చట్టాల ద్వారా ప్రాంతీయ ప్రభుత్వాలకు రాజ్యాంగ హోదా వస్తుంది.

7వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 "పంచాయితీ"లను వివరిస్తుంది. 243వ ఆర్టికల్, 293ఎ నుండి 243 ఒ వరకు మొత్తం (16 ఆర్టికల్స్) ఇందులో ఉన్నాయి. వివిధ పదాల నిర్వచనాలు, గ్రామసభ, దాని నిర్మాణం, రిజర్వేషన్లు, అధికారాలు మరియు విధులు ఈ ఆర్టికల్స్‌లో వివరింపబడ్డాయి. ఇంతేకాక రాజ్యాంగంలో 11వ షెడ్యుల్‌ని చేర్చడం జరిగింది. ఇది పంచాయతీ అధికారాలను, విధులను వివరిస్తుంది.

74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 మున్సిపాలిటీలను వివరిస్తుంది. 243పి నుండి 243 జెడ్ ఎఫ్‌ఎ (18 ఆర్టికల్స్) ఇందులో ఉన్నాయి. ఇవి మున్సిపాలిటీ సంబంధించిన అనేక అంశాలను వివరిస్తాయి. రాజ్యాంగంలో చేర్చబడిన 12వ షెడ్యూల్ మున్సిపాలిటీ అధికారాలు, విధులు వివరిస్తుంది.

ఈ విధంగా ప్రజాస్వామ్య క్షేత్రస్థాయిని బలపరచడంలో పంచాయితీరాజ్, సంస్థల ఈ సవరణ చట్టం ద్వారా తగు పాత్రను వహిస్తాయని చెప్పవచ్చును.

పంచాయితీ, మున్సిపాలిటీలకు సంబందించిన 9 మరియు 9ఎ భాగాలు ఎంతో విస్తృతమైనవి. కనుక ఈ భాగంలో మనకు అవసరమైన మేరకు ఈ సంస్థలలో వివిధ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు ఎలా ఇవ్వబడ్డాయో తెలుసుకుందాం. 243డిలో 'పంచాయతీ'కి సంబంధించిన రిజర్వేషన్లు ఉన్నాయి. 243టిలో మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లు ఉన్నాయి. రాజ్యాంగంలో ఉన్న ఈ ఆర్టికల్స్‌లోని ప్రధానాంశాలు ఈ క్రింది ఈయబడినాయి.

**ఆర్టికల్ 243 (టి): సభ్యత్వాలలో ప్రత్యేక కేటాయింపు**

1. ప్రతి మున్సిపాలిటీలోనూ షెడ్యూల్డ్ తరగతులకు, షెడ్యూల్డ్ తెగలకు సభ్యత్వ స్థానాలలో ప్రత్యేక కేటాయింపు వేరువేరుగా ఉండాలె. ఆ విధంగా కేటాయించు సభ్యుల సంఖ్య మొత్తం మున్సిపాలిటీ జనాభాలో షెడ్యూల్డ్ తరగతులకు, షెడ్యూల్డ్ తెగల జనాభాలకు వున్న నిష్పత్తిలో వుండాలె. కేటాయింపబడిన స్థానాలు రొటేషన్ పద్ధతిన మారుతూ వుండాలె.
2. షెడ్యూల్డ్ తరగతులకు, షెడ్యూల్డ్ తెగలకు కేటాయించిన స్థానాలలో విడివిడిగా స్త్రీలకు 30 శాతం స్థానాలను ప్రత్యేకించాలి.
3. అదే విధంగా మునిసిపాలిటీలో ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకోబడు అందరు సభ్యులలోనూ (షెడ్యూల్డ్ తరగతులకు, షెడ్యూల్డ్ తెగలకు ప్రత్యేకించిన స్థానాలతో సహా) 30 శాతం స్థానాలను స్త్రీలకు కేటాయించాలి. ఈ కేటాయింపు రొటేషన్ విధానంలో వుండాలి.
4. రాష్ట్ర శాసనసభ చేయు చట్టం మునిసిపాలిటీ చైర్‌పర్సన్స్ హోదాలలో షెడ్యూల్డ్ తరగతులకు, షెడ్యూల్డ్ తెగలు మరియు స్త్రీలకు ప్రత్యేక కేటాయింపులు ఉండాలి.
5. పైన ఉదహరించిన మునిసిపాలిటీ సభ్యత్వాలలో ఏర్పాటైన అన్ని ప్రత్యేక కేటాయింపులు స్త్రీల కొరకై ఉన్న కేటాయింపులు మినహా ఆర్టికల్ 334లో ఉదహరించిన కాలపరిమితి అనంతరం అమలులో వుండవు.
6. పైన ఉదహరించిన విషయాలు ఏవీ వెనుకబడిన తరగతులకు మున్సిపల్ సభ్యత్వాలలోను, చైర్‌పర్సన్స్‌లోను ప్రత్యేక స్థానాలను కల్పించు చట్టాలను చేయుటలో రాష్ట్ర శాసనసభకు అడ్డురావు.

ఆర్టికల్ 243 (డి) ద్వారా పంచాయతీలలో షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు, మహిళలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయి.

**వివరణ:**

**భారత రాజ్యాంగ నిర్మాతలు వదిలేసిన గ్రామీణ వ్యవస్థ**

శతాబ్దాలుగా ఘనీభవించి, మార్పు లేకుండా కుల వ్యవస్థ ఆధారిత, స్వయంపోషక, గ్రామీణ వ్యవస్థ కొనసాగుతూ వస్తున్నది. ఆధునిక పరిశ్రమలు, ఆధునిక పరిపాలనా వ్యవస్థలు, ఆధునిక ఉత్పత్తులు, మార్కెటింగ్, ఆధునిక విద్య, ఆధునిక వైద్యం, ఆధునిక జీవన విధానం, 1750 నుండి ప్రారంభమై 1810-20 నుండి విస్తరిస్తూ వచ్చింది. వలస పాలకుల, దేశీయ పరిశ్రమల ఉత్పత్తులు, మార్కెటింగ్ క్రమంగా గ్రామాల్లోకి చొచ్చుకొని వచ్చాయి. గ్రామీణ స్వయంపోషక ఆర్థిక వ్యవస్థ అని పిలిచే కుల వ్యవస్థ నిర్మాణం కదలబారడం మొదలైంది. గ్రామాల్లో నగదుతో సరుకులు కొనడం, అమ్మడం చాలా తక్కువ. నా చిన్నతనం దాకా అనగా 1960 దాకా వస్తుమారకం, సేవల మారకం, కొనసాగుతూ వచ్చింది. నగదు చెలామణి చాలా తక్కువ. రెండురోజులు వీరి పొలంలో వారు, ఆ తర్వాత వారి పొలంలో వీరు బదులుగా పని చేసేవారు. కూలి కూడా దాన్యం రూపంలో ఇచ్చేవారు. దాన్యానికి బదులు పైసలు కూలిగా ఇవ్వడం మొదలైనప్పుడు కూలీలు దాన్యం ఇచ్చేవారికే ప్రాదాన్యం ఇచ్చేవారు.

గ్రామీణ స్వయం పోషక ఆర్థిక వ్యవస్థలో ఉప్పు, బెల్లం, ఇనుము తదితర ఆ గ్రామంలో పండని వస్తువులను ధాన్యంతో కొలిచి కొనేవారు. నేటికీ ఆదివాసీ ప్రాంతాల్లో ఈ విధానం కొనసాగుతూనే ఉన్నది. అమాయక గిరిజనులను దోపిడీ చేయడం జరుగుతున్నది. ఒక గ్రామంలో ఇతర ప్రాంతాల సరుకులు వచ్చి చేరినప్పుడు గ్రామీణ వస్తుమారకం, సేవల మారకం విధానం మార్పులకు లోనైంది. నగదుతో కొనడం, అమ్మడం అనే విధానంపై మార్కెటింగ్ వ్యవస్థ ఆధారపడింది. దాంతో నగదు చెలామణి పెరిగింది. సరుకుల ధరలు, సేవల ధరలు నగదు రూపంలోకి లెక్కించడం మొదలైంది. అలా సేవలు, సేవల పరస్పర మార్పిడి అనేవి 'శ్రమశక్తి' శ్రమకు తగ్గ ఫలితం, శ్రమకు తగిన కూలి అనే పదాలు వాడకంలోకి వచ్చాయి. ఎప్పుడైతే నగదు, ద్రవ్య చెలామణి గ్రామాల్లోకి చొచ్చుకొని వచ్చిందో అప్పటినుండి గ్రామీణ స్వయంపోషక ఆర్థిక వ్యవస్థలో కొనసాగిన మానవ సంబంధాలు, వస్తుమార్పిడులు, సేవల మార్పిడులు, మార్పులకు లోనయ్యాయి. మానవ సంబంధాలు డబ్బు సంబంధాలుగా, మార్కెట్ సంబంధాలుగా పరిణామం చెందుతూ ఉత్పత్తిదారులు, మార్కెటింగ్, వ్యాపారం, వినియోగదారులు, శ్రామికులు, లాభాలు వంటి పదాలతో మానవ సంబంధాలు మలుపు తిరిగాయి. మారకం, ద్రవ్య చెలామణి, మార్కెట్ వ్యవస్థ వల్ల గ్రామీణ సమాజం ఏం కోల్పోయిందో ఎస్. విద్యాసాగర్ 'సామాజిక తత్వశాస్త్రం'లో చక్కగా వివరించారు. తిరిగి మారకం లేని, మార్కెట్ అవసరం లేనివిధంగా గ్రామీణ సమాజం ఎలా పునర్నిర్మించుకోవచ్చో ఆ పుస్తకంలో ప్రతిపాదించారు. 2003లో నేను ఈ పుస్తకాన్ని ఇంగ్లీషు నుండి అనువదింపజేసి విశాలసాహితీ ద్వారా ప్రచురించడం జరిగింది.

భారత రాజ్యాంగ నిర్మాతలు గ్రామీణ వ్యవస్థలో తీసుకురావాల్సిన సమూలమైన మార్పుల కోసం, గ్రామీణ వ్యవస్థ సమూల ప్రక్షాళన కోసం రాజ్యాంగంలో పొందుపర్చాల్సింది. శతాబ్దాలు కొనసాగిన కుల వ్యవస్థ ఆధారిత గ్రామీణ స్వయం పోషక ఆర్థిక వ్యవస్థను కులాలవారీగా, కులవృత్తుల వారీగానైనా వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను, జీవన ప్రమాణాల వికాసానికి శ్రద్ధ పెట్టలేదు. ఆ పనిచేస్తే కుల వ్యవస్థ మరింత బలపడుతుందని రాజ్యాంగ నిర్మాతలు సంకోచించారు. పారిశ్రామిక ఉత్పత్తులతో, పట్టణీకరణ, నగరీకరణతో సైన్స్, టెక్నాలజీ, నూతన ఉత్పత్తి మార్కెటింగ్ వ్యవస్థలతో వస్తుమారకం, సేవల మారకం పునాదిగా కొనసాగుతున్న గ్రామీణ వ్యవస్థ నెర్రెలుబారింది. శిథిలమవుతూ వస్తున్నది. దీనికిబదులుగా మరో నూతన వ్యవస్థ నిర్మాణానికి బాటలు వేయడం రాజ్యాంగ కర్తవ్యం. ఇది జరగలేదు.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది



వలిగొండ ప్రజా పాలన ప్రతినిధి మండల కేంద్రంలో సోమవారం టిఆర్ఎస్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధి దారులకు రూ 27,63,500 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్ ఆయా గ్రామాల అధ్యక్షులకు సర్పంచ్ లకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కు భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు మామిల్ల రత్నయ్య, పైళ్ల మాల్లారెడ్డి, సర్పంచ్ లు వంగాల భిక్షపతి, అంజిరెడ్డి, ఎంపిటిసి మోటే నర్సింహా, యూత్ అధ్యక్షులు లింగస్వామి, పట్టణ అధ్యక్షులు రవీంద్ర, లింగస్వామి, దనుంజయ్, నర్సింహా, రాములు, కొందూరు వెంకటేష్, ప్రభాకర్, మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా బీజేపీ యువ మోర్చా ఉపాధ్యక్షులుగా నామ శ్రవణ

మేడిపల్లి, జూన్14 (ప్రజాపాలన ప్రతినిధి) :మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా బీజేపీ యువ మోర్చా ఉపాధ్యక్షులుగా ఉప్పల్ కు చెందిన నామ శ్రవణ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా యువ మోర్చా అధ్యక్షులు చల్ల ప్రభాకర్ యువ మోర్చా ఉపాధ్యక్షులుగా నామ శ్రవణ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నామ శ్రవణ్ మాట్లాడుతూ బీజేపీ నాయకులు, కార్యకర్తలందరినీ కలుపుకపోతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవిలో నియమించినందుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, రాష్ట్ర యువమోర్చ అధ్యక్షులు భానుప్రకాష్, జిల్లా అధ్యక్షులు చల్ల ప్రభాకర్ మరియు ఉప్పల్ సీనియర్ బీజేపీ నాయకులు గొరిగే కృష్ణ, శామీర్పేట ధర్మారెడ్డి, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ, బొంగు రమేష్ గౌడ్, కొల్లు బాలరాజ్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, రెవెల్లి రాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు నామ శ్రవణ్ తెలియజేశారు.





## పాతికేళ్ల వెనక్కు తీసుకు వెళ్లబోతున్న రవితేజ



ఈమధ్య కాలంలో పీరియాడిక్ సినిమాలు ఎక్కువగా వస్తున్నాయి. 1980 మరియు 1990 కాలంకు సంబంధించిన కథలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న మేకర్స్ కు సక్సెస్ లు దక్కుతున్నాయి. రంగస్థలం మొదలుకుని పలు సినిమాలు కూడా పీరియాడిక్ డ్రామాలుగానే రూపొందిన విషయం తెల్సిందే. ఆర్ ఆర్ ఆర్ సినిమా కూడా 1940 బ్యాక్ డ్రాప్ తో రూపొందుతుంది. పీరియాడిక్ డ్రామాల ట్రెండ్ నడుస్తున్న ఈ సమయంలో రవితేజ కూడా పాతికేళ్లు వెనక్కు తన సినిమాతో తీసుకు వెళ్లేందుకు సిద్దం అయ్యాడు. రవితేజ ఇప్పటికే ఖిలాడీ సినిమాను చేశాడు. ఆ సినిమా చిత్రీకరణ దాదాపుగా ముగిసింది. కరోనా సెకండ్ వేవ్ పూర్తిగా తగ్గి థియేటర్లు పునః ప్రారంభం అయిన వెంటనే ఖిలాడీ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఖిలాడీ సమయంలోనే శరత్ మండవ అనే కొత్త దర్శకుడితో సినిమాను చేసేందుకు రవితేజ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. ఆ సినిమా పూజా కార్యక్రమాలు కూడా అయ్యాయి. ఆ సినిమా అతి త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు అయ్యి తక్కువ సమయంలోనే పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నారు. శరత్ మండవ రూపొందించిన కథ 1990 బ్యాక్ డ్రాప్ గా సమాచారం అందుతోంది. పాతికేళ్లు ప్రేక్షకులను వెనక్కు తీసుకు వెళ్లి సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్ తో సినిమాను చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. సినిమాకు సంబంధించిన చిత్రీకరణ కోసం 1990 బ్యాక్ డ్రాప్ తో కొన్ని సెట్టింగ్ లను కూడా వేయిస్తున్నారు. ఇంతకు ముందు వేసిన ఇతర సినిమాల సెట్టింగ్ లను కూడా ఈ సినిమా కోసం వినియోగించుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. మొత్తానికి రవితేజ.. శరత్ మండవ కాంబో మూవీ ఒక విభిన్నమైన సినిమాగా నిలుస్తుందనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు.

## 12 ఏళ్లుగా దండయాత్ర ఫలించనే లేదు



దక్షిణాదిన ఎందరు స్టార్లతో నటించినా రాని క్రేజు .. పవన్ కల్యాణ్ తీన్ మార్ చిత్రంతో కృతి కర్భందకు దక్కింది. ఆ తర్వాత వరుసగా చెప్పుకోదగ్గ అవకాశాలు అందుకుంది. కానీ ఎందుకనో టాలీవుడ్ లో ఆశించిన రేంజుకు చేరుకోలేకపోయింది. ఆ తర్వాత కృతి బాలీవుడ్ లో ప్రయత్నించింది. కానీ అక్కడా కెరీర్ ఆశించినంత రేంజుకు చేరలేదు. పంజాబీ- తమిళం- కన్నడ-మలయాళంలోనూ నటించింది. ఇక తాను మధ్యతరగతి అమ్మాయిని అని తాను సాధించింది ఊహించలేనిది అని కూడా కృతి తాజా చాటింగ్ లో వెల్లడించింది. ఇప్పటికి 12ఏళ్ల కెరీర్ ని పూర్తి చేసుకున్న ఈ బ్యూటీ ఇకపైనా స్టార్ గా వెలగాలని ఆశిస్తోందట. బాలీవుడ్ లో పుల్కిత్ సామ్రాట్ కృతికి క్లోజ్. అతడు తన 12ఏళ్ల కెరీర్ సెలబ్రేషన్స్ ని విష్ చేశారు. ఇక కన్నడ నటుడు రక్షిత్ తాజా చిత్రం చార్లీ టీజర్ పై కృతి ట్విట్టర్లో ప్రశంసలు కురిపించింది. కన్నడ రంగంలో ఇకపైనా తాను రాణించాలనుకుంటోందట. అయితే 12 ఏళ్లుగా పాపం దండయాత్ర చేస్తూనే ఉంది. కానీ కృతి కర్బందాకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు..! ఫ్యూచర్ లో అయినా వస్తుందో లేదో చూడాలి.. అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నారు. మరి తీన్ మార్ బ్యూటీకి తిరిగి ఛాన్సిస్తారా లేదా చూడాలి. హౌస్ ఫుల్ 4 .. పాగల్ పంటి చిత్రాల్లో కృతి నటించింది. 2020లో థైష్ అనే చిత్రానికి సంతకం చేసింది. దుల్కార్ సరసన వాన్ అనే రోడ్ ట్రిప్ మూవీలో నటిస్తోంది. జీస్టూడియోస్ 14 పెరే అనే కామెడీ డ్రామాలోనూ నటిస్తోంది. కృతి కర్భంద ప్రస్తుతం ఇన్ స్టాలో ఫోటోలు వీడియోలతో ఫాలోవర్స్ ని పెంచుకునే ప్రయత్నంలో ఉంది.

## పట్టాలెక్కనున్న రాజుగారి గది-4..?



టాలీవుడ్ ఇండస్ట్రీలో టీవీ యాంకర్ - డైరెక్టర్ - ప్రొడ్యూసర్ ఇలా అన్నివిధాలా సక్సెస్ అందుకున్నాడు ఓంకార్. అలాగే అన్ని విభాగాలలో మంచి ఫేమ్ నేమ్ కూడా గడించాడు. ప్రస్తుతం కరోనా టైం కావడంతో టీవీలో ప్రోగ్రాంస్ చేసుకుంటూ తదుపరి సినిమాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడని తెలుస్తుంది. ఇంతకాలం తన సొంత టాలెంట్ - క్రియేటివిటీతో రియాలిటీ షోస్ నిర్వహిస్తూ తానే యాంకరింగ్ చేస్తూ వచ్చాడు. ఓ వైపు టీవీ షోస్ చేస్తూనే మరోవైపు నెక్స్ట్ సినిమాలకు స్క్రిప్ట్ కూడా సిద్ధం చేస్తున్నట్లు టాక్. టీవీ ప్రేక్షకులకు ఓంకార్ అంటే ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఆల్రెడీ తన ఫేవరేట్ జానర్ అయినటువంటి హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో సినిమాలు తెరకెక్కించాడు. మొదటగా జీనియస్ అనే సినిమాతో దర్శకుడిగా మారాడు ఓంకార్. ఆ తర్వాత రాజుగారి గది సినిమాలో దర్శకత్వం వహించాడు. ఆ సినిమా ఓంకార్ కు ఫస్ట్ సక్సెస్ అందించింది. అదే ఊపుతో రాజుగారి గది-2 తీసాడు ఆ సినిమా కూడా సక్సెస్ తెచ్చిపెట్టింది. అయితే ఈ రాజుగారి గది సిరీస్ అన్నింట్లో ఓంకార్ తమ్ముడు అశ్విన్ హీరోగా కంటిన్యూ అవుతున్నాడు. అలా 2019లో రాజుగారి గది 3 తెరకెక్కించాడు. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఈ సినిమా ఆకట్టుకోలేకపోయింది. అయితే తాజా సమాచారం ప్రకారం.. ఓంకార్ తదుపరి రాజుగారి గది-4 రూపొందించే ప్రణాళికలో ఉన్నాడు. ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ కూడా సిద్ధం అయిపోయిందట. ప్రస్తుతం ఓంకార్ 'సిక్స్త్ సెన్స్' అనే టీవీ ప్రోగ్రాం చేస్తున్నాడు. ఆ ప్రోగ్రాం ఇటీవలే ప్రారంభం అయింది. ఇప్పుడు కరోనా పరిస్థితి నెలకొనడంతో ఓంకార్ ఈ ప్రోగ్రాం నడిపిస్తున్నాడు. లేకపోతే ఆల్రెడీ రాజుగారి గది -4 పట్టాలెక్కేదని టాక్. అలాగే ఇటీవలే ఓంకార్ కూడా ఓ మీడియా ఇంటర్వ్యూలో రాజుగారి గది-4 ఉంటుందని క్లారిటీ ఇచ్చాడని టాలీవుడ్ కథనాలు చెబుతున్నాయి. ఈ హారర్ స్టోరీతో పాటు ఓంకార్ ఓ స్పోర్ట్స్ నేపథ్యం కలిగిన మూవీ.. అలాగే గ్రామీణ నేపథ్యంలో ఓ సినిమా చేయనున్నట్లు తెలిపాడు. పరిస్థితుల కారణంగా ఓంకార్ టీవీ షో నిర్వహిస్తున్నట్లు చెప్పినట్లు సమాచారం. ఈ సెక్త్ సెన్స్ ప్రోగ్రాం అయిపోగానే రాజుగారి గది-4 ప్రారంభం కాబోతుందని వార్తలు హల్చల్ చేస్తున్నాయి. చూడాలి మరి త్వరలోనే ప్రకటన రానుందేమో!

## చరణ్ పెళ్లిరోజును కూడా ట్రెండ్ చేస్తున్న మెగా ఫ్యాన్స్..!



మెగాస్టార్ చిరంజీవి వారసుడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరిగా కొనసాగుతున్నారు. మెగా కాంపౌండ్ లో చిరు తరువాత అగ్ర తాంబూలం అందుకోడానికి కష్టపడుతున్న చరణ్.. తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలో అశేష అభిమానులను సంపాదించుకున్న చెర్రీ.. తన మార్కెట్ ని విస్తరించుకుంటూ వస్తున్నాడు. సినిమాల్లోనే కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా తండ్రి బాటలో నడుస్తున్న చరణ్.. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ లో భాగంగా మంచి పనులు చేస్తూ తన సేవాగుణాన్ని చాటుకున్నారు. ఈ క్రమంలో మెగా ఫ్యాన్స్ ను తన ఆర్మీగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే అభిమానులు రామ్ చరణ్ బర్త్ డేను భారీ ఈవెంట్ మాదిరిగా సెలబ్రేట్ చేయడం చూస్తూనే ఉన్నాం. అయితే ఇప్పుడు చరణ్ పెళ్లి రోజు నాడు కూడా హంగామా చేయడమే కాస్త మీటర్ క్రాస్ అయినట్లుగా అనిపిస్తోందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. 2012 జూన్ 14న వివాహం చేసుకున్న రామ్ చరణ్ - ఉపాసన జంట.. నేడు తొమ్మిదవ పెళ్లి రోజును జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సినీ ప్రముఖులు మెగా అభిమానులు సోషల్ మీడియా వేదికగా వారికి విషెస్ అందిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ.. దీన్ని సోషల్ మీడియాలో హ్యాష్ ట్యాగ్స్ తో నేషనల్ వైడ్ ట్రెండ్ చేయడమే ఇబ్బందిగా ఉందని ఫిలిం సర్కిల్స్ లో కామెంట్స్ వస్తున్నాయి. కామ్ గోయింగ్ గా ఉండే చెర్రీ మెప్పుపొందడానికి కొందరు అభిమానులు ఇలాంటివి చేస్తున్నారనే కామెంట్స్ కూడా వస్తున్నాయి. సినిమాల విషయానికొస్తే.. రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకధీరుడు రాజమౌళి తో కలిసి 'ఆర్.ఆర్.ఆర్' అనే పాన్ ఇండియా మూవీ చేస్తున్నాడు. అలానే కొరటాల శివ దర్శకత్వంలో తన తండ్రి చిరంజీవితో కలిసి 'ఆచార్య' సినిమాలో నటిస్తున్నారు. దీని తర్వాత శంకర్ తో కలిసి ఓ భారీ సినిమా చేయనున్నాడు. ఇక కొణిదెల ప్రొడక్షన్స్ బ్యానర్ వ్యవహారాలు కూడా చూసుకుంటున్న చరణ్.. 'ఆచార్య' తో పాటుగా 'లూసిఫర్' తెలుగు రీమేక్ కు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు.

## ప్రియమణిని బ్లాకీ అని పిలిచిందెవరు?

జాతీయ ఉత్తమ కథానాయిక ప్రియమణికి అవమానం ఎదురైందా? తనని నల్లగా ఉన్నావని లావుగా ఉన్నావని అవమానించారా? అంటే అవుననే తెలిపారు. ఫ్యామిలీ మ్యాన్స్ 2 సక్సెస్ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో తనకు ఎదురైన అవమానాల గురించి ప్రియమణి ఎలాంటి భేషజం లేకుండా రివీల్ చేశారు. తాను బాడీ షేమింగ్ కి గురయ్యానని.. కలరిజం సెగను అనుభవించానని తెలిపారు. కొందరు తనను బ్లాకీ అని పిలిచారని అన్నారు. తన ముదురు రంగుపై కామెంట్లను ఎన్నోసార్లు విన్నానని ప్రియమణి చెప్పారు. తన రంగు గురించి ఇన్ స్టా ఫోటోలపై చాలా మంది వ్యాఖ్యానించారని చెప్పారు. తన బరువు గురించి కామెంట్లు ఎదురయ్యాయట. నిజాయితీగా చెప్పాలంటే నా బరువు 65 కిలోల వరకు పెరిగింది. దాంతో ప్రస్తుత వయసు కంటే పెద్దదానిగా కనిపించాను. కాబట్టి చాలా మంది లావుగా ఏజ్డ్ గా కనిపిస్తున్నారు తగ్గాలని అన్నారట. కానీ ప్రజలు అవేవీ పట్టించుకోలేదు. మీరు ఎందుకు సన్నగా కనిపిస్తున్నారు? లావుగా ఉంటేనే మిమ్మల్ని ఇష్టపడతామని అన్నారు. మీరు నల్లగా చీకటి రంగులో కనిపిస్తున్నారు.. మీ ముఖం తెల్లగా ఉంది.. కానీ మీ కాళ్ళు నల్లగా ఉన్నాయి వంటి వ్యాఖ్యలు తాను తరచుగా విన్నానని ప్రియమణి తెలిపారు. నలుపు తెలుపు గోధుమ రంగు ఏదైతే ఏంటి? లావు సన్నం ఇవన్నీ అడ్డంకులా? అని ప్రియమణి ప్రశ్నించారు. శ్రీకృష్ణుడు నల్ల రంగులో ఉన్నా అందంగా ఉన్నాడు. నలుపులోనూ అందగాడే.. ఇలా వ్యాఖ్యానించవద్దు. ఏదైనా ఉన్నా దాన్ని మీ మనస్సులో ఉంచుకోండి. ఇలా మాట్లాడి ప్రతికూలతను ఎందుకు వ్యాప్తి చేయాలనుకుంటున్నారు? అలా చేయకండి అని అన్నారు. ప్రియమణి తదుపరి సైనైడ్ అనే చిత్రంతో పాటు అజయ్ దేవ్గన్ మైదాన్ లో కనిపించనున్నారు. తెలుగు బుల్లితెరపై డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగానూ ప్రియమణి బిజీ. ఫ్యామిలీ మ్యాన్స్ 2 లో మనోజ్ భాజ్ పాయ్ భార్యగా ప్రియమణి నటించిన సంగతి తెలిసిందే.



## 7ఏఎం లొకేషన్ కి వెళ్లిన 78 ఏజ్ అమితాబ్



ఆయన వయసు 78. ఇంకా 18 వయసు కుర్రాడిలానే నిరంతరం యాక్టివ్ గా ఉంటారు. నటవృత్తిలోనే కాదు.. వ్యక్తిగత కుటుంబ వ్యవహారాలు అభిమానులతో షేర్ లు.. వీటికి తోడు బ్లాగులు ఇన్ స్టా సోషల్ మీడియాల్లోనూ అంతే చురుగ్గా ఉంటారు. అసలు ఈ వయసులో ఆయనకు ఇంత ఎనర్జీ ఎలా వస్తోంది? అనేది పెద్ద ఫజిల్. ఆయన ఎవరో పరిచయం అవసరం లేదు. ది గ్రేట్ అమితాబ్ బచ్చన్ గురించే ఇదంతా. ఈ ఏజ్ లో ఆయన ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు టీవీ షోలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇంత బిజీలోనూ ఇతర షెడ్యూళ్లను అస్సలు విడువరు. ఇటీవల ఇన్ స్టాలో రెగ్యులర్ గా అమితాబ్ సెల్ఫీలు ఎప్పుడూ కనిపిస్తూనే ఉన్నాయి. తాజాగా ఆయన సెట్స్ కి వెళ్తున్నప్పటి సెల్ఫీని షేర్ చేశారు. తన కారు నుండి సెల్ఫీ ని ఆయన పంచుకున్నాడు. ఉదయం 7 గంటలకే ఆయన పని చేయడానికి స్వయంగా కార్ డ్రైవింగ్ చేస్తూ లొకేషన్ కి వెళ్లారు. లాక్ డౌన్ 2.0 తర్వాత మొదటి రోజు పాంగోలిన్ మాస్క్ ధరించి చిత్రీకరణకు జాయినయ్యారు. ఇటీవల %జూం×ణ% కేసులు స్థిరంగా పడిపోవడంతో జూన్ లో మహారాష్ట్రలో అన్ లాక్ దశ ప్రారంభమైంది. ప్రస్తుతం బాలీవుడ్ సెలబ్రిటీలు ఆరుబయటకు స్వేచ్ఛగా వస్తున్నారు. షూటింగులకు బయల్దేరుతున్నారు. అమితాబ్ కూడా వెళ్లారు. ఇక గత ఏడాది జూలైలో వైరస్ బారిన పడిన అమితాబ్ బచ్చన్ ఈ ఏడాది మేలో తన రెండవ డోస్ %జూం×ణ%-19 వ్యాక్సిన్ ను తీసుకున్నారు. కెరీర్ పరంగా చూస్తే..అమితాబ్ చివరిసారిగా షూజిత్ సిర్కార్ తెరకెక్కించిన గులాబో సీతాబోలో కనిపించారు. గత సంవత్సరం టీవీ క్విజ్ షో కౌన్ బనేగా కరోడ్ పతి 12 వ సీజన్ హోస్ట్ చేసారు. ప్రస్తుతం బ్రహ్మాస్త్ర సహా ఓ స్పోర్ట్ డ్రామాలో కనిపించనున్నారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989